మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : నంద కిషోర్ సంపుటి : 08 సంచిక : 88 మంగళవారం 09 - 09 - 2025 పేజీలు: 8 వెల: 4

## డైరెక్టర్ నగరూరుకు...
## ఘన సన్మానం



8లో..



### అవసరమైతే రాజకీయాల్లోకి
## వై.యస్.రాజారెడ్డి రాక

- వెల్లడించిన పి.సి.సి.అధ్యక్షురాలు వై.యస్.షర్మిళా రెడ్డి

(మన గళం,కర్నూలు మార్కెట్ యార్డ్) : ఆంధ్ర రాష్ట్ర రాజకీయాల్లో రావాల్సిన అవసరమొస్తే తన కుమారుడు వై.యస్.రాజారెడ్డి రాజకీయాల్లోకి వస్తారని పి.సి.సి.అధ్యక్షురాలు వై.యస్.షర్మిళా రెడ్డి చెప్పారు. కర్నూలు వ్యవసాయ మార్కట్ యార్డును సోమవారం ఆమె సందర్శించారు. అక్కడ ఉన్న ఉల్లి పంట రైతులతో మాట్లాడి,ధర,వరలను అడిగి, తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాత్రికేయులు అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ రాష్ట్ర రాజకీయాల్లో తన అవసరమొస్తే ఖచ్చితంగా తన కుమారుడు వై.ఎస్.రాజారెడ్డి ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తారని ఆమె స్పష్టం చేశారు.

## మాతృమూర్తి...నిర్వేదం

- కన్న కొడుకు కోసం..తల్లడిల్లుతున్న తల్లి - న్యాయం కావాలంటూ..ధర్నా




(మన గళం,కర్నూలు కలెక్టరేట్) : పాపం..ఆ కన్న తల్లి..ఆవేదనకు అంతే లేదు. గత నాలుగేళ్లుగా తన కొడుకును తనకు అప్పగించాలంటూ తాను ఎక్కని మెట్టు లేదు, తిరగని కార్యాలయమూ లేదు, వేడుకోని అధికారులూ లేరు. అయినా.. తనకు సరైన న్యాయం




జరుగని నేపథ్యంలో, విసిగి, వేసారి పోయిన తాను ఇక గత్యంతరం లేదని భావించి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో, బంధు ,మిత్రుల సహకారంతో రోడ్డెక్కారు. ఏకంగా కర్నూలు కలెక్టరేట్ ఎదుట నున్న గాంధీ విగ్రహం వద్ద ఆమె నిరనసనకు ఉపక్రమించారు. ఈ సందర్భంగా బాధితురాలు పూజిత పాత్రికేయులతో మాట్లాడుతూ తన భర్త సురే ష్ బాబు

2 లో..



### అమెరికాలో పరువు తీస్తున్న
## భారత మహిళలు..

- అమెరికా టార్గెట్ స్టోర్లలో షాపలిఫ్టింగ్ చేస్తూ పట్టుబడ్డ భారత మహిళలు
- ఇండియాలో దొంగతనాలు చేయొచ్చా? అని ప్రశ్నించిన ఓ పోలీస్ అధికారి

మన గళం డెస్క్ : అమెరికాలోని ప్రముఖ 'టార్గెట్' సూపర్ మార్కెట్లలో భారతీయ మహిళలు షాప్‌లిఫ్టింగ్ చేస్తూ పట్టుబడుతున్న ఘటనలు కలకలం రేపుతున్నాయి. పోలీసుల బాడీక్యామ్‌లలో రికార్డయిన ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఓ సందర్భంలో భారత్‌లో

2 లో..

### భారతీయులకు ఇక
## ఆ వెసులుబాటు కట్




- అమెరికా నాన్-ఇమ్మిగ్రెంట్ వీసా నిబంధనల్లో కీలక మార్పు
- సొంత దేశంలోనే వీసా ఇంటర్వ్యూకు హాజరుకావాలన్న నిబంధన

మన గళం, న్యూఢిల్లీ : అమెరికా వెళ్లాలనుకునే భారతీయులకు ఇది ముఖ్య గమనిక. నాన్-ఇమ్మిగ్రెంట్ వీసాల జారీ ప్రక్రియలో అమెరికా ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. ఇకపై వీసా కోసం దరఖాస్తు చేసుకున్నవారు తమ సొంత దేశంలో లేదా చట్టబద్ధంగా నివసిస్తున్న దేశంలో మాత్రమే ఇంటర్వ్యూ

2 లో..

# ఉల్లి రైతుల గోడు పట్టదా ?

- పెట్టుబడి దక్కని దుస్థితి నెలకొంది
- క్వింటాంకు రూ. 1,200 ఏమి గిట్టుతుంది...
- వెంటనే రూ. 2,500 గిట్టుబాటు ధర ఇవ్వండి
- అన్నదాతల సమస్యలపై నిర్లక్ష్యం తగదు
- ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి

మనగళం, కర్నూలు సిటీ : ఉల్లి రైతుల గోడు పట్టదా... కూటిమి సర్కార్ ఏమి చేస్తుంది... రైతుల సమస్యలపై ఏంటీ నిర్లక్ష్యం అంటూ ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ప్రశ్నించారు. ఉల్లి రైతులకు కనీసం పెట్టుబడి సైతం రాకుంటే ఎలా.... సీఎం చంద్రబాబు నాయుడికి అన్నదాతల సమస్యలు పట్టవా అని ధ్వజమెత్తారు. కర్నూలు మార్కెట్ యార్డ్ ను సోమవారం వైఎస్ షర్మిలా రెడ్డి సందర్శించారు. ఉల్లి దిగుబడులను





పరిశీలించిన షర్మిల రైతులతో మాట్లాడారు. దిగుబడులు ఎలా ఉన్నాయి...ఎంత ఖర్చు వచ్చింది.. తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రకటించిన ధర ఏమాత్రం గిట్టుబాటు కావడం లేదని రైతులు షర్మిల ఎదుట ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైఎస్ షర్మిలా రెడ్డి మాట్లాడుతూ ఉల్లి రైతుల సమస్యలను నిర్లక్ష్యం చేయడం తగదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కనీసం పెట్టుబడి సైతం అందని దుస్థితి నెలకొందని, కూటమి సర్కార్ మాత్రం ఏ మాత్రం పట్టించుకోవడం లేదని అసహనం వ్యక్తం చేశారు. రైతు సుభిక్షంగా ఉండటమే మా అజెండా అన్న కూటమి పెద్దలు ఇప్పుడు చేస్తున్నదేమిటని నిలదీశారు. ఉల్లి మీద సమీక్షలు నిర్వహిస్తే సరిపోతుందా... రైతులకు అండగా నిలువాల్సిన బాధ్యత లేదా అని విరుచుకపడ్డారు. గత ఏడాది ఇదే మార్కెట్ లో క్వింటాకు రూ. 4,500 ధర పలికిన విషయం తెలియదా... రైతులు అంటే ఎందుకంత నిర్లక్ష్యం అంటూ ప్రభుత్వంపై మండిపడ్డారు. క్వింటాంకు కేవల రూ. 1,200 గిట్టుబాట ధర ప్రకటించడం ఎంత వరకు న్యాయమని ప్రశ్నించారు. కూటమి సర్కార్ ఉల్లి రైతుల దయనీయ పరిస్థితిని గుర్తించి వెంటనే క్వింటాంకు రూ. 2,500 చొప్పున ప్రకటించాలని డిమాండ్ చేశారు.

**అన్నదాతల సమస్యలను రాజకీయం చేయొద్దు...**

అన్నదాతల సమస్యలపై రాజకీయం తగదని కూటమి నాయకులకు వైఎస్ షర్మిలా రెడ్డి సూచించారు. ఉల్లికి మద్దతు ధర లేక ఇద్దరు రైతులు ఆత్మహత్య హత్యాయత్నానికి పాల్పడితే.... ఈ సంఘటనకు రాజకీయం అంటగట్టడడం సమంజసం కాదన్నారు.

2 లో..

### రాష్ట్రానికి మరిన్ని
## పరిశ్రమలు



- ప్రభుత్వ రాయితీలు వినియోగించుకుని పెట్టుబడులు పెట్టాలి
- కేంద్ర ప్రభుత్వ సర్వేలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపాలి
- పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్

మనగళం, కర్నూలు సిటీం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రానికి మరిన్ని పరిశ్రమలు తీసుకొస్తున్నదని, పరిశ్రమ వర్గాలకు రాయితీలు, సౌకర్యాలు కల్పిస్తున్నదని, ఈజ్ ఎఫ్ డూయింగ్ బిజినెస్ సర్వే లో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టాలని మంత్రి టి జి భరత్ పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం కర్నూలు నగరం లోని తనిష్ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర పరిశ్రమల శాఖ ఏర్పాటుచేసిన సులభతర వాణిజ్య

2 లో..

## ఘన..సన్మానం

- డైరెక్టర్ నగరూరు రాఘవేంద్రను అభినందించిన ఎమ్మెల్యే గౌరు దంపతులు







(మన గళం,కల్లూరు) : ఏ.పి.ఎడ్యుకేషన్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నగరూరు రాఘవేంద్రకు ఘన సన్మానం జరిగింది. కర్నూలు నగరంలోని స్థానిక నంద్యాల చెక్ పోస్టు సమీపంలోని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డిని భాజపా నేత నగరూరు రాఘవేంద్ర మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరిత దంపతులు,తితిదే డైరెక్టర్ మల్లెల రాజశేఖర్,తదితరులు ఆయనకు శాలువా కప్పి,పుష్పగుచ్ఛాన్ని అందజేసి, అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో భాజపా నాయకురాలు గీతామాధురి,తదితరులు పాల్గొన్నారు.

# అమెరికాలో పరువు తీస్తున్న భారత మహిళలు..

దొంగతనాలు చేయడానికి అనుమతి ఉందా? అని ఓ పోలీస్ అధికారి అడిగిన ప్రశ్న చర్చనీయాంశంగా మారింది. ఇటీవల ఇల్లినాయిస్‌లోని ఓ టార్గెట్ స్టోర్‌లో సుమారు రూ. 1.1 లక్షల విలువైన సరుకులతో ఓ భారతీయ మహిళ పట్టుబడింది. ఆమె ఏడు గంటలకు పైగా స్టోర్‌లోనే గడిపి, చివరకు బిల్లు చెల్లించకుండా కార్ట్‌తో బయటకు వెళ్లేందుకు ప్రయత్నించింది. సిబ్బంది సమాచారంతో అక్కడికి చేరుకున్న పోలీసులు ఆమెను ప్రశ్నించారు. ఆ సమయంలో ఆమె, "నన్ను క్షమించండి. నేను ఈ దేశానికి చెందినదాన్ని కాదు. ఇక్కడ ఉండను" అని వేడుకుంది. దీనికి స్పందించిన ఓ అధికారి, "అయితే భారత్‌లో దొంగతనాలు చేయొచ్చా? నేనలా అనుకోవడం లేదు" అని ఘాటుగా ప్రశ్నించారు. అనంతరం ఆమెకు బేడీలు వేసి స్టేషన్‌కు తరలించారు. ఈ ఏడాది జనవరి 15న జరిగిన మరో ఘటనలో, గుజరాతీ మాట్లాడే మరో భారతీయ మహిళ ఇలాగే టార్గెట్ స్టోర్‌లో పట్టుబడింది. పోలీసుల విచారణ సమయంలో ఆమె తీవ్రంగా ఏడుస్తూ, ఉక్కిరిబిక్కిరైంది. దీంతో పోలీసులు ఆమెను శాంతపరిచే ప్రయత్నం చేశారు. తాను తీసుకున్న వస్తువులను తిరిగి అమ్ముకోవడానికి ఈ పని చేసినట్టు ఆమె అంగీకరించింది. ఆమె ఆ స్టోర్‌కు రోజూ వచ్చే కస్టమర్ అని, కానీ దొంగతనం చేస్తూ పట్టుబడటం ఇదే మొదటిశారని సిబ్బంది తెలిపారు. ఈ రెండు ఘటనల్లోనూ మహిళలు సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా పట్టుబడ్డారు. వారిపై కేసులు నమోదు చేసిన పోలీసులు, కోర్టుకు హాజరు కావాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

# భారతీయులకు ఇక ఆ వెసులుబాటు కట్




అపాయింట్‌మెంట్ తీసుకోవాల్సి ఉంటుంది. ఇతర దేశాలకు వెళ్లి వేగంగా వీసా ఇంటర్వ్యూ పూర్తి చేసుకునే వెసులుబాటును అమెరికా విదేశాంగ శాఖ రద్దు చేసింది. ఈ కొత్త నిబంధన తక్షణమే అమల్లోకి వచ్చింది. కరోనా మహమ్మారి సమయంలో భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయాల్లో వీసా దరఖాస్తులు భారీగా పేరుకుపోయాయి. దీంతో అపాయింట్‌మెంట్ కోసం దాదాపు మూడేళ్ల వరకు వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ జాప్యాన్ని నివారించేందుకు చాలామంది భారతీయులు దుబాయ్, బ్యాంకాక్ వంటి ఇతర దేశాలకు వెళ్లి వేగంగా బీ1 (వ్యాపారం), బీ2 (పర్యాటకం) వీసా ఇంటర్వ్యూలను పూర్తి చేసుకున్నారు. కరోనా సంక్షోభం దృష్ట్యా అమెరికా ప్రభుత్వం కూడా ఈ వెసులుబాటును కల్పించింది. అయితే, తాజాగా ఆ మినహాయింపును తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ఈ మార్పు వల్ల పర్యాటకం, వ్యాపారం, విద్య (ఎఫ్-1), తాత్కాలిక ఉద్యోగ వీసాల కోసం దరఖాస్తు చేసుకునే వారిపై తీవ్ర ప్రభావం పడనుంది. ముఖ్యంగా అత్యవసరంగా వ్యాపార సమావేశాలు లేదా కుటుంబ కార్యక్రమాల కోసం అమెరికా వెళ్లాలనుకునే వారికి ఇబ్బందులు తప్పవు. "ది వీసా కోడ్" వ్యవస్థాపకుడు జ్ఞానమూకన్ సెంతుర్‌జోతి మాట్లాడుతూ.. ఇప్పటికే యూరప్, ఆసియా, మధ్యప్రాచ్య దేశాల్లో వీసా ఇంటర్వ్యూల కోసం దరఖాస్తు చేసుకున్న అనేక మంది ఇప్పుడు కొత్త నిబంధనల ప్రకారం మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని వివరించారు. తాజా మార్పులతో అమెరికా ప్రయాణాలకు చాలా ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేసుకోవడం తప్పనిసరిగా మారింది. తమ సొంత దేశంలో వీసా ప్రక్రియకు పట్టే సుదీర్ఘ సమయాన్ని కూడా దరఖాస్తుదారులు పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో కొంతమంది ప్రయాణికులు తమ ప్రణాళికలను మార్చుకోవడం లేదా సులభమైన వీసా నిబంధనలున్న ఇతర దేశాలను ఎంచుకునే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# భారత్‌లోకి టిక్ టాక్ రీఎంట్రీపై స్పష్టత

టిక్‌టాక్‌పై విధించిన నిషేధం ఎత్తివేతకు సంబంధించిన ఎటువంటి ప్రతిపాదన లేదని స్పష్టం చేశారు. భారతీయ, చైనా సైనిక బలగాల మధ్య గల్వాన్ ఘర్షణ తర్వాత భద్రతా కారణాలు చూపుతూ భారత ప్రభుత్వం 2020లో టిక్‌టాక్‌ను నిషేధించిన విషయం తెలిసిందే. టిక్ టాక్‌తోపాటు వందలాది చైనీస్ గేమింగ్ యాప్‌లను భారత ప్రభుత్వం నిషేధించింది. ఆ తర్వాత కూడా భారత్‌లో ఏదోవిధంగా కొనసాగేందుకు శాయశక్తులా ప్రయత్నించిన టిక్ టాక్ కంపెనీ ఎట్టకేలకు 2023 ఫిబ్రవరి 28న మూతపడింది. అప్పటి నుంచి భారత్‌లో అందుబాటులో లేదు. అయితే, ట్రంప్ సుంకాల మోతతో అమెరికా-భారత్ మధ్య కాస్త ఉద్రిక్త వాతావరణం నెలకొన్న విషయం తెలిసిందే. భారతీయ వస్తువులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 50 శాతం సుంకాలు విధించినప్పటి నుంచి భారత్, చైనా మధ్య సంబంధాలలో పురోగతి కనిపిస్తోంది. భారత్‌కు ఎరువులు, అరుదైన ఖనిజాలు, సొరంగాలను తవ్వే మిషన్ల ఎగుమతులపై నిషేధాన్ని ఎత్తివేస్తున్నట్లు చైనా ఇటీవలే ప్రకటించింది. ఆ తర్వాత టియాంజిన్‌లో ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 వరకు జరిగిన షాంఘై సహకార సంస్థల(ఎస్‌సీఓ) సదస్సుకు ప్రధాని మోదీ హాజరైన విషయం తెలిసిందే. ఆ దేశ అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో ఆయన ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ పరిణామాలతో మళ్లీ భారత్‌లోకి అడుగుపెట్టబోతోందంటూ వార్తలు పుట్టుకొచ్చాయి. దీనిపై ప్రభుత్వ వర్గాలు ఇప్పటికే క్లారిటీ ఇచ్చాయి కూడా. ఇప్పుడు ఐటీ, సమాచార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కూడా స్పష్టతనిచ్చారు.




# మాతృమూర్తి...నిర్వేదం

తన కొడుకును అపహరించుకుని పోయారన్నారు. కళ్యాణదుర్గంలోని నివాసం వద్ద వీధుల్లో తన కొడుకును వదిలేశారని, సురేష్ బాబుకు మరి కొందరు మహిళలతో సంబంధాలున్నాయని ఆరోపించారు. గత 4 ఏళ్లుగా న్యాయ పోరాటం చేస్తున్నానని, అయినా తనకు న్యాయం అందని పండుగనే మిగిలిపోయిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సురేష్ బాబు ఎస్పైగా పని చేస్తున్నందునే అధికారులెవ్వరూ కూడా ఆయనపై చర్యలు తీసుకోవడం లేదని ఆమె విమర్శించారు. సురేష్ బాబు లాంటి వ్యక్తులు పోలీసు వ్యవస్థలో చీడ పురుగుల్లాంటి వారన్నారు. కనీసం ఇప్పటిరైనా ఉన్నతాధికారులు స్పందించి, ఈ విషయంలో విచారణ జరిపించి, తన కొడుకును తనకు అప్పగించాలని ఆమె డిమాండ్ చేశారు. ఆర్టికల్ 311 ప్రకారం సురేష్ బాబును విధుల నుంచి తొలగించాలన్నారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకురాలు పట్నం రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లి రైతుల గోడు పట్టదా ?

ఆత్మహత్య హత్యాయత్నానికి పాల్పడిన రైతులు వైసీపీకి చెందినవారంటూ రాజకీయం చేస్తూ కేసులు నమోదు చేయించడం అన్యాయమని ధ్వజమెత్తారు. ఇది దిగజారుడు రాజకీయమేనని, ఇలాంటి చర్యలు మానుకోవాలని సూచించారు. సీఎం చంద్రబాబు నాయుడు ఇప్పటికైనా ఉల్లి రైతులకు న్యాయం చేయాలని, లేని పక్షంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నంద్యాల డీసీసీ అధ్యక్షుడు, కర్నూల్ కాంగ్రెస్ ఇంచార్జి, ఏఐసీపీ సభ్యుడు లక్ష్మీ నరసింహ యాదవ్, మాజీ మంత్రి మూలింటి మారెప్ప, మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ బాబు, కర్నూలు సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని బాషా, ఉమ్మడి కర్నూలు జిల్లా నియోజకవర్గాల కోఆర్డినేటర్లు ఎం ఖాసిం వలి, బి క్రాంతి నాయుడు, మురళీకృష్ణ రాజు, అనంతరత్నం మాదిగ, రమేష్ యాదవ్, చాకలి పుల్లయ్య, గార్లపాటి మద్దిలేటి, తేనే నాగరాజు, బాలు యాదవ్, రాష్ట్ర పీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శులు దామోదరం రాధాకృష్ణ, చింతల మోహన్ రావు యాదవ్, ఐఎన్ టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ ఖాద్రి పాషా, కర్నూల్ మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ రాఘవేందర్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శులు రజాక్ వలి, పగిడాల అమన్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మంచి



సూర్య ప్రకాశ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహేంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి మరిన్ని పరిశ్రమలు

కార్యక్రమం (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) సమావేశంలో మంత్రి టి.జి.భరత్ మాట్లాడారు. మన రాష్ట్రంలో గత15 నెలల్లో పరిశ్రమల వర్గాలలో ఒక దృఢమైన నమ్మకాన్ని తీసుకుని రాగలిగామని తెలిపారు. గతంలో పరిశ్రమల వర్గాలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పారిశ్రామిక వర్గాలకు స్వాతంత్రం వచ్చిన అనుభూతి ఉందని తెలిపారు. 2018 సంవత్సరంలో దావోస్ లో అర్సలర్ మిట్టల్ కంపెనీ... ఒరిస్సా రాష్ట్రానికి వెళ్లి పెట్టుబడులు పెడతామని చెప్పడం జరిగిందని, ప్రస్తుతం సీఎం నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో మిట్టల్ కంపెనీ మన రాష్ట్రానికి వస్తోందని చెప్పారు. 2018 లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జయరాజ్ ఇస్పాత్ కు భూమి పూజ చేసి, ఆ సమయంలో వారికి నీటి సౌకర్యం, మరికొన్ని ప్రోత్సాహకాలు కల్పిస్తామని మాట ఇవ్వడం జరిగిందని, ఆ తరువాత వచ్చిన ప్రభుత్వం వీటిని పట్టించుకోలేదని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వారికి నీటి సౌకర్యం కల్పించే చర్యలు, ప్రోత్సాహకాలు అందిస్తూ ఉన్నదని మంత్రి తెలిపారు. వచ్చే రెండు నెలలు దాదాపు రూ. 5 వేల నుండి రూ. 6 వేల కోట్లు ఇన్సెంటివ్స్ పరిశ్రమలకు క్లియర్ చేయబోతున్నాం అని, ఇదే కాకుండా భవిష్యత్తులో ఇంకా ఎక్కువ నమ్మకం కలిగించే విధంగా ఏ ప్రభుత్వం వచ్చినా కూడా ఇన్సెంటివ్స్ రిలీజ్ అయ్యే లాగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని మంత్రి తెలిపారు. పరిశ్రమల శాఖ డైరెక్టర్, ఎండి ఏపిఐఐసి అబిశిక్త్ కిషోర్ మాట్లాడుతూ... దేశంలో ఆంధ్రప్రదేశ్ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో గత పది సంవత్సరాలు నుండి ఉన్నదన్నారు. జిడిపిలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే రెండవ స్థానంలో ఉన్నదని, 6.5% పరిశ్రమల అభివృద్ధి సాధించిందని గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మాట్లాడుతూ పారిశ్రామిక రంగం, వ్యవసాయ, ఇతర సేవా రంగాల్లో ప్రతి సంవత్సరం 15% గ్రోత్ రేట్ ఉండాలని లక్ష్యంగా టార్గెట్గా నిర్ణయించారని తెలిపారు. జిల్లాలో పారిశ్రామిక ప్రగతికి రాష్ట్ర ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందని కలెక్టర్ తెలిపారు.




జిల్లాలో ఓర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్‌లో 10,000 ఎకరాల భూమి ల్యాండ్ అందుబాటులో ఉందని, ఇందులో పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. ముచ్చుమర్రి నుండి నీటి సరఫరాకు సంబంధించి 80% పని పూర్తయిందని, రైల్వే లైన్ ఏర్పాటుకు కూడా కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. మూడు పెద్ద ప్రాజెక్ట్ లు గ్రీన్ కో, జియో మైసూర్( గోల్డ్ మైన్ పత్తికొండ ) , జైరాజ్ ఇస్పాత్ కంపెనీ లు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో ఎం ఎస్ ఎం ఈ పార్క్ ఉండాలన్న ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కర్నూలు, ఎమ్మిగనూరు లలో భూమి పూజ చేయడం, మిగతా నియోజకవర్గాలలో కూడా ఎంఎస్ఎంఈ పార్క్ ల ఏర్పాటుకు భూమిని సేకరించడం జరుగుతోందన్నారు. ఇంకా సిగాచీ, అగస్త్య వంటి పరిశ్రమల ద్వారా 9000 ఉద్యోగాలు రానున్నాయని, ఒక యాక్షన్ ప్లాన్ తో ముందుకెళ్తున్నామని కలెక్టర్ తెలిపారు. నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా మాట్లాడుతూ నంద్యాల జిల్లాకు 1/3 వంతు వ్యవసాయపరంగా చాలా పంటలు పండించడం జరుగుతోందన్నారు. బనగానపల్లె నియోజకవర్గం వైపు ఎక్కువ శాతం సున్నపురాయి, ఇనుప ఖనిజాల వ్యాపార నిర్వహణ చేపట్టడం జరుగుతోందన్నారు. అదేవిధంగా 33 శాతం అటవీ సంపదతో జిల్లా వ్యాపార పర్యావరణ పరంగా మెరుగైన స్థానంలో ఉందన్నారు. జిల్లా స్థూల దేశీయోత్పత్తికి వ్యవసాయ అనుబంధ రంగాల నుండి 42 శాతం, పర్యాటకం పరంగా ఎక్కువ శాతం పురాతన దేవాలయాలు ఉండడం వలన 39 శాతం సర్వీసెస్ రంగం ద్వారా అందే అవకాశం ఉందన్నారు. ఇంకా పరిశ్రమల పరంగా 19 శాతం మేరకు సేవలు అందజేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఏ విధమైన పరిశ్రమ ఏర్పాటుకైనా జిల్లా యంత్రాంగం వైపు నుండి పూర్తి సహాయ సహకారాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో కర్నూలు జిల్లా ఎంప్లాయిమెంట్ శాఖ తయారుచేసిన కర్నూల్ క్యారీర్స్ పోర్టల్ ను మంత్రి టి.జి. భరత్ ఆవిష్కరించారు. సమావేశంలో జాయింట్ డైరెక్టర్ గిరిధర్, అలిప్ కంపెనీ ప్రతినిధి రమాదేవి, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, రాజా మహేంద్ర, రీజనల్ ఫైర్ ఆఫీసర్ భూపాల్ రెడ్డి, ట్రాన్స్కో ఎస్సీ ఉమాపతి, డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ ఆఫీసర్ జవహర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# తమిళనాడు అన్నామలైతో మంత్రి లోకేశ్ భేటీ





మన గళం డెస్క్ :ఏపీ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, తమిళనాడు బీజేపీ మాజీ అధ్యక్షుడు అన్నామలైతో సోమవారం భేటీ అయ్యారు. కోయంబత్తూరులో వీరిద్దరి మధ్య ఈ మర్యాదపూర్వక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి అన్నామలైకి లోకేశ్ వివరించారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఒకే కూటమి అధికారంలో ఉండటం వల్ల (డబుల్ ఇంజన్ సర్కార్) ఏపీ శరవేగంగా అభివృద్ధి పథంలో పయనిస్తోందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు పథకాల పనితీరును, వాటి ద్వారా ప్రజలకు చేకూరుతున్న లబ్ధిని ఆయన తెలియజేశారు. ముఖ్యంగా విద్యారంగంలో తాము అమలు చేస్తున్న సంస్కరణలు, కూటమి ప్రభుత్వం సాధిస్తున్న విజయాలు దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తున్నాయని లోకేశ్ తెలిపారు. ఏపీలో జరుగుతున్న అభివృద్ధిని స్వయంగా చూడాలని, ఇక్కడి పాలనను పరిశీలించాలని అన్నామలైని ఆయన రాష్ట్ర పర్యటనకు ఆహ్వానించారు.

## రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో జిల్లాకు మూడవ స్థానం



మనగళం, కర్నూలు సిటీ : ద్వారక తిరుమల వేదికగా గత రెండు రోజులుగా నిర్వహించిన 50వ రాష్ట్రస్థాయి యోగా పోటీలలో కర్నూలు జిల్లా జట్టు 25 పాయింట్ తో మూడవ స్థానంలో నిలిచినట్లు రాష్ట్ర యోగ సంఘం చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో యోగా క్రీడాకారుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. యోగాంధ్రప్రదేశ్ స్ఫూర్తితో కర్నూలు జిల్లా క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో మూడో స్థానం నిలవడం గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘం అధ్యక్షులు అవినాష్ శెట్టి, కార్యదర్శి మునిస్వామి, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, శశిధర్, సాయి కృష్ణ లు హర్షం వ్యక్తం చేశారు.

## ఉపాధి కల్పన కోసం ఉద్యమించాలి



మనగళం, కర్నూలు సిటీ : హక్కుల సాధన, ఉపాధి కల్పన కోసం మహిళలు ఐకమత్యంగా ఉద్యమించాలని మహిళా సంఘం రాష్ట్ర నాయకులు పి నిర్మల పిలుపునిచ్చారు. కర్నూలు నగలర పరిధిలోని 32 వ వార్డు ముజఫర్ నగర్ లో మహిళా సంఘం జనరల్ బాడీ సమావేశంలో ఆమె మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత గత పది సంవత్సరాల కాలంలో మహిళలపై హత్యలు, అత్యాచారాలు, దాడులు ఎక్కువయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. హిందుత్వం పేరుతో మహిళలను మతోన్మాదులుగా తయారు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను పూర్తిగా అమలు చేయడం లేదని ఆరోపించారు. సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తామని ఇంతవరకు అనేక మంది మహిళలకు గ్యాస్ డబ్బులు రాలేదని తెలిపారు, నెలకు 1,500 రూపాయలు 18 సంవత్సరాలు నిండిన మహిళలకు అందరికీ వేస్తామని వాగ్దానం ఇంతవరకు అమలు చేయలేదన్నారు. ఉచిత బస్సు ప్రయాణం అమలు అసంపూర్ణంగానే ఉందని, దూర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి లేదని వాపోయారు. అన్ని రకాల బస్సులలో ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. సీఐటీయూ నగర కోశాధికారి సీహెచ్ సాయిబాబా, నగర ఉపాధ్యక్షులు కె సుధాకరప్ప, మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు జి ధనలక్ష్మి మాట్లాడుతూ ఆదానీ స్మార్ట్ మీటర్లు బిగించడానికి ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని, చార్జీలు పెరిగి ప్రజలపై మరింత భారం పడుతుందన్నారు. ఇప్పటికే నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి కుటుంబాలు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నాయని, స్మార్ట్ మీటర్ల బిగింపును ప్రజలందరూ వ్యతిరేకించాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సుందరయ్యనగర్ కేవీపీఎస్ కార్యదర్శి ఈ రామాంజనేయులు, మహిళా సంఘం నాయకురాళ్లు కె నాగేశ్వరి కేవీఎన్ కన్యక, యస్ శారదమ్మ, ఈశ్వరమ్మ, మద్దమ్మ, లక్ష్మీదేవి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## రూ. 7 లక్షలు ఖర్చు చేసినా అభివృద్ధికి నోచుకోని స్మశాన వాటిక



మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు నగర పరిధలోని బుధవారం పేట హిందూ స్మశాన వాటికకు రూ. 70 లక్షలు ఖర్చు చేసిన అభివృద్ధికి నోచుకోలేదని సీపీఎం నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం సీపీఎం నగర కార్యదర్శి రాజశేఖర్, నగర కార్యదర్శి వర్గ సభ్యులు రామకృష్ణ, నగర కమిటీ సభ్యులు బంగి పద్మావతి, మద్దిలేటి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ విశ్వనాథ్ కు వినతి పత్రం అందజేశారు. రూ. 7 లక్షలు ఖర్చు చేసినట్లు గొప్పలు చెప్పుకోవడం తప్పా చేసిందేమీ లేదని వారు ఈ సందర్భంగా ఆందోళన వ్యక్తం చేశారు. కనీసం కంపెచెట్లు తొలగించలేదని, ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆ శ్మశాన వాటికలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. అదేవిధంగా నిధుల దుర్వినియోగంపై ఉన్నత స్థాయి అధికారులతో దర్యాప్తు జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు కమిషనర్ ను కోరారు.

## కర్నూలు పోర్టల్ ను సద్వినియోగం చేసుకోండి

**- నిరుద్యోగులు పోర్టల్ లో పేర్లను నమోదు చేసుకోండి - జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**




మనగళం, కర్నూలు కలెక్టరేట్ : జిల్లా లోని నిరుద్యోగ యువత కర్నూలు కెరీర్స్ పోర్టల్ (మైకర్నూల్.ఏపీ.జీఓవీ.ఇన్) ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సూచించారు. సోమవారం సోమిశెట్టి తనీష్ కన్వెన్షన్ హాల్ లో వాణిజ్య అవగాహనా ప్రాంతీయ సదస్సు - సులభతర వాణిజ్య కార్యక్రమం (ఈఓడీబీ) లో భాగంగా నిర్వహించిన అవగాహనా సదస్సు లో కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా, ఏపీఐఐసీ ఎండీ అభిషిక్త్ కిషోర్, ఏపీఐడీసీ డైరెక్టర్ భీమిశెట్టి మనోజ్ కుమార్ తో కలిసి రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ కర్నూలు కెరీర్స్ పోర్టల్ మైకర్నూల్.ఏపీ.జీఓవీ.ఇన్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఇది సదవకాశమని తెలిపారు. కర్నూలు కెరీర్ వెబ్సైట్ ద్వారా యువతకు, విద్యార్థులు, ఉద్యోగార్థులకు ఉద్యోగ అవకాశాలు, కెరీర్ గైడెన్స్, శిక్షణా సేవలు, పెట్టుబడి అవకాశాలు, నియామకాల వార్తలు, ప్రభుత్వ ఉద్యోగ దరఖాస్తుల నోటిఫికేషన్లు, మెగా జాబ్ మేళాల సమాచారాన్ని అందించడం జరుగుతుందని వివరించారు. ఈ వెబ్సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న యువతకు ఈమెయిల్ ద్వారా ఉద్యోగ,ఉపాధి అవకాశాలకు సంబంధించిన సమాచారం అందచేయబడుతుందని తెలిపారు. అలాగే పరిశ్రమల యాజమాన్యాలు కూడా ఈ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నందువల్ల, ఈ పోర్టల్ లో నమోదు చేసుకున్న నిరుద్యోగ యువకులను తమ పరిశ్రమల్లో నియమించుకుని వినియోగించుకోవాలని కలెక్టర్ పరిశ్రమల యాజమాన్యాలకు విజ్ఞప్తి చేశారు.

## ఆటో డ్రైవర్లకు న్యాయం చేయాలి

**- వాహన మిత్ర ద్వారా రూ. 25 వేలు ఇవ్వాలి**




మనగళం, కర్నూలు సిటీ : ఉచిత బస్సు ప్రయాణం వల్ల నష్టపోతున్న ఆటో డ్రైవర్లకు వాహనమిత్ర పథకం కింది సంవత్సరానికి రూ. 25 వేలు ఇవ్వాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. డ్రైవింగ్ టెస్ట్, వాహనాల ఫిట్నెస్ టెస్టులను ఆర్టీఓ ఆఫీసులోనే కొనసాగించాలని, ఓలా, ఊబర్, ర్యాపిడ్ యాప్లను రద్దుచేయాలని కోరారు. ఈ మేరకు సోమవారం సీఐటీయూ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ రంజిత్ బాషాకు వినతి పత్రం అందజేశారు. అనంతరం సీఐటీయూ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు చైన్ సింగ్, నరసింహ, నాగరాజు, ఇబ్రహీం, ఓబులేసు మాట్లాడుతూ ప్రభుత్వం స్త్రీశక్తి పథకం కిందా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం వలన ఆటోలను నడుపుకుంటూ జీవనం చేస్తున్న లక్షలాది ఆటో డ్రైవర్ల పరిస్థితి దీనంగా తయారైందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ఆటోడ్రైవరుకు రూ. 25 వేలు ఇవ్వాలని, కూటమి పెద్దలు ఇచ్చిన హామీ మేరకు వాహన మిత్రపథకాన్ని అమలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి



మనగళం, కర్నూలు సిటీ : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టాన్ని పునరుద్ధరించాలని కోరుతూ ఈనెల 15న చేపట్టనున్న ఛలో విజయవాడ కార్యక్రమానికి కార్మికులు తరలివచ్చి విజయవంతం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం నగర ఉపాధ్యక్షుడు కె సుధాకరప్ప పిలుపునిచ్చారు. ఎన్నో పోరాటాల ఫలితంగా వచ్చిన సంక్షేమ బోర్డును గత వైసీపీ ప్రభుత్వం, ప్రస్తుత కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరైనది కాదని హెచ్చరించారు. మేడలు, భవనాలు నిర్మించి కష్టపడి పనిచేసే వారిని గుర్తించకుండా కార్మికులు కట్టిన ఏసీ గదులలో కాపురాలు చేస్తూ వారి కష్టాన్ని గుర్తించకుండా శ్రమను దోచుకోవడానికి ప్రభుత్వాలు కుట్రలు పన్నడం సరైన పద్ధతి కాదన్నారు. కార్మికులకు హక్కుగా వచ్చిన సంక్షేమ చట్టం రద్దు చేయడానికి ఎవరికి ఏ హక్కు లేదన్నారు. కార్మికులంతా ఏకమై సంక్షేమ చట్టాన్ని పునరుద్ధరించే వరకు పోరాటాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు ఈనెల 15వ తేదీన విజయవాడ లేబర్ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించేందుకు కార్మికులు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మట్టి పని కార్మికులు మద్దమ్మ సుంకులమ్మ లక్ష్మీదేవి మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలి

**- కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య**



మనగళం, కర్నూలు సిటీ : అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా సమస్యలను పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. పిజిఆర్ఎస్ లో వచ్చిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిజిఆర్ఎస్ లాగిన్ లో పరిష్కారం చేసిన అర్జీలను ఆడిట్ చేయాల్సి ఉందన్నారు. అర్జీల ఆడిట్ పెండింగ్ లేకుండా చూసుకోవాలన్నారు. పిజిఆర్ఎస్ లాగిన్ లో వచ్చిన అర్జీలను అలసత్వం వహించకుండా ఎప్పటికపుడు చూడాలన్నారు. సమావేశంలో డీఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడీ చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనురాధ, జిల్లా అధికారులు పాల్గొన్నారు. 32 వార్డ్ ముజఫర్ నగర్ లో సోమవారం నిర్వహించిన మట్టి పని కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

## 10వ తేదీ ఛలో అనంతపూర్

మనగళం, కర్నూలు సిటీ : కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10 న అనంతపూర్ నగరంలో జరగబోయే "భారీ బహిరంగ సభ" కు కార్యకర్తలు, నాయకులు, అభిమానులు తరలిరావాలని ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ చింతా సురేష్ బాబు పిలుపునిచ్చారు. కేవలం 15 నెలల కూటమి సర్కార్ పాలనలో సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయిన సందర్భంగా అనంతపురం లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. ఈ సభకు సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, కూటమి ఎమ్మెల్యేలు, నాయకులు హాజరవుతారని చెప్పారు. బహిరంగ సభకుల కూటమి శ్రేణులు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## నగురూరు రాఘవేంద్రను సన్మానించిన వేల్పుల గోపాల్



మనగళం, కర్నూలు సిటీ : బీజేపీ నేత, ఏపీ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నగురూరు రాఘవేంద్రను సోమవారం బీజేపీ నేత వేల్పుల గోపాల్, కర్నూలు వ్యవసాయ శాఖ మార్కెట్ యార్డు డైరెక్టర్ జయశ్రీ, కోడుమూరు రూరల్ మండల అధ్యక్షులు బేస్త ఈరన్న, కోటియాదవ్ తదితరులు సన్మానించారు. నగరూరుకు పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. నగురూరు రాఘవేంద్ర మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని, ప్రజలకు చేదోడువాదడుగా ఉండాలని ఈ సందర్భంగా వేల్పుల ఆకాంక్షించారు. అనంతరం నగరూరు రాఘవేంద్ర మాట్లాడుతూ నాపై నమ్మకంతో అవకాశం కల్పించిన పదవికి న్యాయం చేస్తానన్నారు. బీజేపీ రాష్ట్ర రథసారథి పీవీఎన్ మాధవ్, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్, మంత్రి టీజీ భరత్, మాజీ మంత్రి టీజీ వెంకటేష్, ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి, బీజేపీ జిల్లా అధ్యక్షులు రామకృష్ణకు ధన్యవాదాలు తెలిపారు.

# గరికపాటి రాజారావ్ స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్దాం

మనగళం, కర్నూలు సిటీ : ప్రజా కళాకారుడు, ప్రజానాట్యమండలి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ గరికపాటి రాజారావు స్ఫూర్తితో ప్రజాకళలను మరింత ముందుకు తీసుకు వెళ్దామని ప్రజానాట్యమండలి నాయకులు తెలియజేశారు. సోమవారం కర్నూల్ నగరంలోని కార్మిక కర్శక భవన్ వద్ద ఉన్న పీఎన్ఎమ్ జిల్లా కార్యాలయంలో డాక్టర్ గరికపాటి రాజారావు 62వ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. పీఎన్ఎమ్ జిల్లా సహాయ కార్యదర్శి నోమేశ్వరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో ముందుగా రాజారావు చిత్రపటానికి విశ్వ కళా సమితి అధ్యక్షులు బీసన్న, ట్రెజరర్ కేసన్న పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి పీఎన్ఎం జిల్లా కార్యదర్శి నాగరాజు, ఉపాధ్యక్షులు లోకేష్, కేవీపీయస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఆనంద్ బాబు, డీవైఎఫ్ఐ, ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు డి రాఘవేంద్ర, సాయిఉదయ్ మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1915 లో రాజమండ్రిలో జన్మించిన డాక్టర్ గరికపాటి రాజారావు తనకు కలలు పట్ల ఉన్న మక్కువతో ఎక్కడ బుర్రకథలు, హరికథలు, జరుగుతున్న వాటికి హాజరై తన నైపుణ్యతను పెంచుకున్నారన్నారు. మద్రాస్ లో తన వైద్య విద్యను కొనసాగిస్తున్న సందర్భంలోనే కలలకు మరింత ఆకర్షితులయ్యారన్నారు. మద్రాస్ లో ఉండగానే విడాకులు అనే మొదటి నాటకానికి దర్శకత్వం వహించారన్నారు. ఆ తర్వాత షాజహాన్ అనే నాటకానికి దర్శకత్వం వహించడంతో పాటు అందులో జహంగీర్ పాత్రను పోషించారన్నారు. ఆ తర్వాత అనేక నాటకాలకు దర్శకత్వం వహిస్తూనే పుట్టినిల్లు అనే సినిమాకు దర్శకత్వం వహించి జమున, అల్లు రామలింగయ్య,




చలపతిరావు లాంటి అద్భుతమైన నటులను సినిమా రంగానికి పరిచయం చేశారన్నారు. నేటి చాందసవాద సమాజానికి కల ద్వారానే ప్రజలను మరింత చైతన్యం చేసే విధంగా ప్రజానాట్యమండలి డాక్టర్ గరికపాటి రాజారావు స్ఫూర్తితో మరింత చైతన్యవంతంగా కృషి చేస్తుందని వారు తెలియజేశారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ న్యూ సిటీ కార్యదర్శి హుస్సేన్ బాషా, ప్రజానాట్యమండలి నాయకులు రాంబాబు, సుంకన్న, సుబ్బరాయుడు, సరిత, లక్ష్మి, రామకృష్ణ, గురిగింజ నాగరాజు, విజయ్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో ముగ్గురు ముద్దాయిల అరెస్ట్

- కర్నూలు డీఎస్పీ జె. బాబు ప్రసాద్
- జిల్లా పోలీసు కార్యాలయంలో నిందితుల వివరాలను మీడియాకి వెల్లడించిన... కర్నూల్ డిఎస్పీ
- నేరానికి ఉపయోగించిన కత్తులు , స్కూటీ స్వాధీనం
- హత్యకు ప్రధాన కారణం ... గొడవలు, మనస్పర్థలు ఏర్పడడం




మన గళం,కర్నూలు క్రైం : కర్నూలు జిల్లా పోలీసులు ఇటీవల నగరంలోని పాతబస్తీలో జరిగిన ఓ హత్య కేసులో ముగ్గురు ముద్దాయిలను సోమవారం అరెస్టు చేశారు. షేక్ ఇర్ఫాన్ సలీం , (30 సం), గనిగల్లీ , కర్నూలు టౌన్,షేక్ జాహీన్ అహ్మద్ అలియాస్ జహంగీర్, (22 సం) ఖడక్ పుర వీధి , కర్నూలు టౌన్, ఎస్.ఎం.డి. ఇర్ఫాజ్ (27 సం) మొగల్ పుర వీధి , కర్నూలు టౌన్ లను అరెస్టు చేశారు. ఇదే కేసులో మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. సంబంధిత నేర వివరాలను డిఎస్పీ జె.బాబు ప్రసాద్ పాత్రికేయుల సమావేశంలో వెల్లడించారు. వివరాలివి...కర్నూలు ఒకటవ పట్టణం పోలీస్ స్టేషన్ పరిధిలోని కర్నూలు టౌన్, రాధాకృష్ణ థియేటర్ సమీపంలోని మద్గియాన్ కి మసీద్ వద్ద 01.09.2025 వ తేదిన సాయంత్రం సుమారు 7 గంటలకు షేక్ ఇజహర్ అహ్మద్ అనే వ్యక్తి తన తండ్రి షేక్ గౌస్ నిసార్ అహ్మద్ తో పాటు మసీదులో నమాజ్ చేసుకుంటున్నారు. మసీదు నుండి బయటకు రాగానే కర్నూలు టౌన్ గనిగల్లి కి చెందిన ముద్దాయిలైన 1) ఇమ్రాన్ 2) ఇర్ఫాన్ 3) షేక్ జాహీన్ అహ్మద్ అలియాస్ జహంగీర్ 4) యస్.ఎం.డి. ఇర్ఫాజ్ , 5) యూసుఫ్ లు కలసి పాత గొడవలు, మనస్పర్థలు ఏర్పడడంతో షేక్ ఇజహర్ అహ్మద్ ని చంపాలనే ఉద్దేశ్యంతో అతని పై దాడిచేసి కత్తులతో పొడిచి రక్తగాయాలు చేశారు. పోలీసులు షేక్ ఇజహర్ అహ్మద్ ని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేర్పించారు. అయితే ఆయన చికిత్స పొందుతూ అదే రోజు రాత్రి 8 గంటలకు చనిపోయాడు. షేక్ ఇజహర్ అహ్మద్ తండ్రి షేక్ గౌస్ నిసార్ అహ్మద్ ఫిర్యాదు మేరకు కర్నూల్ 1 టౌన్ పోలీస్ కేసు నమోదు చేశారు . జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో ఎం. పార్థసారథి, సి.ఐ.కర్నూలు 1 టౌన్ , తబ్రేజ్,సిఐ,కోడుమూరు,నాగరాజా రావు,సిఐ,కర్నూలు టూ టౌన్, యం.తిమ్మారెడ్డి,ఎస్సై,కర్నూలు 1 టౌన్ పియస్‌బీ కర్నూలు ఒన్ టౌన్ ఎస్సై ఎం.ఏ.ఖాన్,సిబ్బందిని బృందాలుగా నియమించి ముద్దాయిల కోసం గాలింపు చర్యలను చేపట్టారు. రాబడిన సమాచారం మేరకు కర్నూలు 1 టౌన్ పి.యస్. 08.09.2025 వ తేదీన ఉదయం 11.30 గంటల కాలం అప్పుడు కర్నూలు టౌన్ జొహరాపురం పక్కి మసీద్ వద్ద పై తెలిపిన ముగ్గురు ముద్దాయిలను అరెస్ట్ చేశారు. వారి దగ్గర నుండి నేరానికి ఉపయోగించిన 3 కత్తులను , ఏపి 21-బిఎం-4139 రిజిస్ట్రేషన్ నంబరు గల హెూండా యాక్టివా 3-జిడబ్ల్యూ స్కూటీని ను స్వాధీనము చేసుకున్నారు. కేసును త్వరితగతిన ఛేదించినందుకు కర్నూల్ డిఎస్పీ జె. బాబు ప్రసాద్ గారిని , పోలీసు అధికారులను , సిబ్బందిని జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ప్రత్యేకంగా అభినందించినారు. ఈ ప్రెస్ మీట్ లో కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్ గారితో పాటు కర్నూలు ఒకటవ పట్టణ సిఐ పార్థసారిథి, పిసిఆర్ సిఐ శివశంకర్, కర్నూలు ఒన్ టౌన్ ఎస్సై తిమ్మారెడ్డి,పోలీసు సిబ్బంది ఉన్నారు.

## కర్నూలు జిల్లాకు దామోదరం సంజీవయ్య పేరు పెట్టడానికి కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు: షర్మిల

మన గళం కర్నూలు: కర్నూల్ జిల్లాకు దామోదరం సంజీవయ్య పేరు పెట్టాలని దామోదరం సంజీవయ్య కర్నూల్ జిల్లాసాధన సమితి నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి షర్మిల కలిసి విజ్ఞాపన పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ గొప్ప జాతీయ నాయకుడు ఆదర్శ వంతమైన రాజకీయాలు సమాజానికి అందించాడు. నేటి తరం విద్యార్థులు యువత దామోదరం సంజీవయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని హితవు పలికి నారు. గత ప్రభుత్వాలు చేసిన తప్పిదలను సరిచేసి ప్రస్తుత ప్రభుత్వం కర్నూల్ జిల్లాకు దామోదరం సంజీవయ్య పేరు పెట్టాలన్నారు. షర్మిల కలిసిన నాయకుల్లో దామోదరం రాధాకృష్ణ మూర్తి, మహేష్, కర్నూల్ జిల్లా కిసాన్ షెల్ అధ్యక్షుడు సూర్య ప్రకాష్ రెడ్డి, గౌరవధ్యక్షుడు నక్కలమిట్టశ్రీనివాసులు మాజీమార్కెట్ యార్డ్ చైర్మన్ రాఘవేంద్రారెడ్డి, %×చీుఖజ% (ఫెడరేషన్ )రాష్ట్ర అధ్యక్షులు మూర్షడీపీరఖాద్రి, %జూ%. రంగస్వామి తదితరులు పాల్గొన్నారు



# బాలల రక్షణ చట్టాల అమలుపై సమావేశం

మనగళం, కర్నూలు సిటీ : ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి. కబర్థి, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి బి.లీల వెంకట శేషాద్రి ఆధ్వర్యంలో సోమవారం కర్నూలు న్యాయ సేవా సదన్ నందు బాలల న్యాయం, రక్షణ చట్టాల అమలుపై జిల్లా స్థాయి అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయ మూర్తి కబర్థి మాట్లాడుతూ బాలల రక్షణ కేసులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ అవసరమని చెప్పారు. పోలీసులు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ,హెల్త్ డిపార్ట్మెంటు, రెవెన్యూ డిపార్ట్మెంట్, చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్లతో సమన్వయం చేసుకొని పిల్లల కేసులుత్వరగా పరిష్కరించేలా కృషి చేయాలని కోరారు. పోక్సో కోర్టు జడ్జి రాజేంద్ర బాబు మాట్లాడుతూ పిల్లలపై లైంగిక వేధింపుల కేసులను త్వరగా పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లలు ద్వితీయ బాధితులుగా మారకుండా చూడాలని కోరారు. కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి మాట్లాడుతూ పిల్లల ప్రయోజనాల కోసం అన్ని పోలీస్ స్టేషన్ లలో ప్రత్యేక చైల్డ్ హెల్ప్ డెస్క్ లను న ఏర్పాటు చేయాలని కోరారు. పిల్లల కొరకు స్నేహపూర్వక కోర్టు గదులను సృష్టించడం, విచారణ సమయంలో బాధితులకు మానసిక సామాజిక మద్దతు కల్పించడంలో ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. జూవేనైల్ జస్టిస్ బోర్డు జడ్జి అనిల్ కుమార్ మాట్లాడుతూ జూవేనైల్ జస్టిస్ బోర్డు ముందు చట్టానికి విరుద్ధంగా ఉన్న పిల్లలు నిర్ణీత వ్యవధి లోగా హాజరపరిచేలా చూడాలని కోరారు. పిల్లల వయసు




నిర్ధారణలో జాప్యం లేకుండా చేస్తే కేసులను త్వరగా పరిష్కరించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. సమావేశంలో కర్నూలు డిస్టిక్ రెవెన్యూ ఆఫీసర్ వెంకట నారాయణమ్మ, సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ రాధిక, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ జుబేదాబేగం, గవర్నమెంట్ అబ్జర్వేషన్, హెూం సూపరింటెండెంట్ హుస్సేన్ బాషా, డిస్టిక్ ఇమ్మునైజేషన్ ఆఫీసర్ నాగప్రసాద్, నంద్యాల అడిషనల్ డిస్టిక్ అండ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ శారద బాయి, కర్నూలు, నంద్యాల జిల్లాల డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్స్ శారద, స్వప్న, జూవేనైల్ జస్టిస్ బోర్డు మెంబర్స్ మాధవి, సునీత, ఉమ్మడి జిల్లాల ప్రత్యేక జూవేనైల్ పోలీస్ యూనిట్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి



మనగళం, కర్నూలు కార్పొరేషన్ : నగరపాలక సంస్థలోని అన్ని విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి, మెరుగైన సేవలు అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. ప్రజల నుండి 34 అర్జీలు రావడంతో, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్. జి.వి. కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇన్‌చార్జ్ ఎస్.ఈ. శేషసాయి, ఆర్.ఓ. జునైద్, టిపిఆర్ఓ శ్రీనివాసులు, హార్టికల్చర్ ఏడి విజయలక్ష్మి, టిడ్కో అధికారి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్కంధ పార్కు స్థలాన్ని కాపాడండి

మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు మండలం పంచలింగాల గ్రామం సమీపాన ఉన్న స్కంధ వెంచర్ లో పార్క్ స్థలాన్ని కాపాడాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ రంజిత్ బాషాకు ఆవాజ్ నగర కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు పి ఇక్బాల్ హుస్సేన్, ఎస్ ఎండీ షరీఫ్ తో పాటు స్థానికులు ఈశ్వర్ రావు మజీద్, నజీర్ ,జావేద్, సీ హెచ్ వీరాంజనేయ శర్మ, అవేజ్, కలీం, ఏ ప్రసాద్ తదితరులు వినతిపత్రం సమర్పించారు. పార్క్ స్థలం దాదాపు రెండెకరాలు ఉందని, అయితే కొందరు ఆక్రమించేందకు పూనుకుంటున్నారని నాయకులు ఆరోపించారు. ఇది స్కంధ వెంచర్ లో నివసించే వారందరి కోసమని, ఇక్కడ అన్ని మతాలు, కులాల వ్యక్తులు ఉన్నారన్నారు. అక్కడ మసీదు, చర్చి,దేవాలయాలు ఉన్నయని, ఎవరికి నచ్చిన మతాన్ని వాళ్ళు స్వీకరించి స్వేచ్ఛాయుతమైన వాతావరణంలో జీవిస్తున్నారని, స్కంధ గార్డియ వెంచర్ ప్రజల సౌకర్యార్థం పార్కు కోసం కేటాయించిన స్థలాన్ని ఆక్రమిస్తూ విభేదాలను సృష్టించాలని చూస్తున్నారని ఆరోపించారు. అధికారులు స్పందించి పార్క్ స్థలాన్ని కాపాడాలని నాయకులు, స్థానికులు కోరారు. కార్యక్రమంలో స్థానికులు సతీష్ కుమార్, కే విజయ్, అబ్దుల్ రసూల్ ,ఎస్ కలాం, డీఎండీ మసీద్ తదితరులు పాల్గొన్నారు.

# భాజపా నేతల సంబరాలు





(మన గళం,కర్నూలు రైల్వే స్టేషన్) : భాజపా నేతల్లో సంబరాలు అంబరాన్ని అంటాయి. సోమవారం నగరంలోని స్థానిక నరసింహారెడ్డి నగర్ లోని భాజపా కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఏ.పి.ఎడ్యుకేషన్ వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన నగరూరు రాఘవేంద్రను భాజపా నేతలు ఘనంగా సన్మానించారు. ఆయనకు పుష్పగుచ్ఛాలనందజేసి, శాలువాలు కప్పి,ఇలాంటి పదవులను మున్ముందు మరెన్నో అధిరోహించాలని నేతలు ఆకాంక్షించారు. కార్యక్రమంలో భాజపా రాష్ట్ర కార్యదర్శి గీతామాధురి,జిల్లా కోశాధికారి లోకేష్,జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కోటి యాదవ్,కర్నూలు 1వ మండల అధ్యక్షురాలు మనోహరి, కార్యకర్త రామాంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

ప్రజా రవాణా వ్యవస్థను రక్షించుకుందాం


దేశంలో డీజిల్ ధరలు పెరగడం, పాత బస్‌లనే నడపడం వల్ల మెయింటనెన్స్ ఖర్చులు పెరగడం, కొత్త బస్‌ల కొనుగోలు చేయకపోవడం, కొత్త బస్‌లతో ఆగ్యుమెంటేషన్ చేయకపోవడం, ప్రయివేటు బస్ రవాణా కూడా పెరగడం అనేవి ఆర్టీసిల ఆర్ధిక పరిస్థితి దిగజారడానికి కారణం అని కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో 'నిటి ఆయోగ్' విడుదల చేసిన 'అన్‌లాకింగ్ 200 బిలియన్ డాలర్స్ అపార్చ్యునిటీ - ఎలక్ట్రిక్ వెహికిల్స్ ఇన్ ఇండియా' అనే నివేదికలో తెలియజేసింది. ఆర్టీసి విస్తరణను అడ్డుకుంటున్నది పాలకులే. 1989 నుండి ఆర్టీసి విస్తరణను అడ్డుకున్నది కేంద్ర ప్లానింగ్ కమీషన్‌యే. అలాగే ఆర్టీసి యాక్ట్ ప్రకారం ఆర్టీసీలకు ఇవ్వాల్సిన 1:2 పద్ధతిన మూల ధన పెట్టుబడిని ఇవ్వడం నిలిపివేశాయి. ప్రయివేటు ఆపరేటర్స్ ముందుకు రాని చోట మాత్రమే ఆర్టీసిలకు పర్మిట్స్ ఇవ్వాలని ఎం.వి. యాక్ట్ %-% 1988లో సవరణ చేసి ప్రయివేటు పోటీని పెంచింది కేంద్ర పాలకులే. ఎం.వి. యాక్ట్ సవరణ బిల్లు - 2019ని ముందుకు తెచ్చి అగ్రిగేటర్ సంస్థలకుఅవకాశం కల్పించారు. పర్మిట్ల విధానంలో మార్పులు చేశారు. టూరిస్ట్ పర్మిట్‌ల పేరుతో ఆర్టీసిలకు పోటీగా స్టేజి కారియర్స్‌గా నడుపుకొనే అవకాశం కల్పించారు. అంతర్జాతీ యంగా ముడి చమురు ధరలు తగ్గినా, భారతదేశంలో డీజిల్ ధరలు తగ్గించని ఫలితంగా ప్రజా రవాణా సంస్థలు తీవ్ర ఆర్థిక భారం మోస్తున్నాయి. ఆర్టీసీల నిర్వ హణ వల్ల ఆదాయా నికి, ఖర్చుకు మధ్య వస్తున్న తేడాని రీ-ఎంబర్స్ చేయ డం లేదు. ఇవన్నీ గమనించినప్పుడు ఆర్టీసిలు నేడు ఎదుర్కొం టున్న ఆర్ధిక సంక్షోభానికి ప్రభుత్వ విధానాలే కారణమని అర్థమవుతున్నది. ఆ విషయాన్ని దాచి పెట్టి ఆర్టీసి పరిస్థితిని అడ్డం పెట్టుకుని, విద్యుత్ బస్‌ల పేరుతో ఆర్టీసిలను నిర్వీర్యం చేసి ప్రయివేటు కార్పొరేట్లకు కట్టబెడుతుండటం సరైందికాదు. విద్యుత్ బస్‌ల విధాన ప్రకటన 2015లో పాలకులు ముందుకు తెచ్చారు. 2019లో "ఫాస్టర్ అడాప్షన్ అండ్ మాన్యుఫాక్చరింగ్ ఆఫ్ ఎలక్ట్రిక్ అండ్ హైబ్రిడ్ వెహికిల్" ఫేమ్-1 తీసుకొచ్చారు. కొన్ని పట్టణాల్లో మాత్రమే అమలు చేశారు. ఆ పథకంలో భాగంగా వచ్చినవే మనదగ్గర 2019 నుండి ఎయిర్‌పోర్టుకు నడుస్తున్న విద్యుత్ బస్‌లు. ఆ తర్వాత ఫేమ్-2ను ముందుకు తెచ్చారు. ఫేమ్-1లో యజమానులకు బస్ ఖరీదులో సగం (రూ.కోటి) సబ్సిడీగా ఇస్తే, ఫేమ్-2లో బస్ ఖరీదులో 50శాతం కంపెనీలకు సబ్సిడీగా ఇచ్చారు. ఈ పథకం కింద 5165 బస్‌లు కేంద్ర నిధులతో సమకూర్చారు. ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వం నేషనల్ ఎలక్ట్రికల్ బస్‌ల ప్రోగ్రాం (ఎన్ఇబిపి) ద్వారా కొన్ని విధాన నిర్ణయాలు మార్చారు. అప్పటివరకు పెట్టుబడులపై సబ్సిడీలు ఇచ్చే పద్ధతిని మార్చి ఆపరేషనల్ సబ్సిడీలు ఇచ్చే పద్ధతి ముందుకు తెచ్చారు. అందులో నుండి ముందుకు వచ్చిన పథకమే 'పీఎం ఈ-బస్ సేవా" పథకం. ఈ పథకం కింద 20వేల కోట్లతో 10వేల బస్‌లకు పిపిపి (జిసిసి) పద్ధతిలో తెచ్చి ఆర్టీసిలపై రుద్దారు. అదే తరహాలో ముందుకు తెచ్చిన పథకం "పీఎం ఈ డ్రైవ్" పథకం. 10,900 కోట్లతో ప్రకటించిన ఈ పథకం అమల్లోకి రావలసి ఉంది.అంతేకాక ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ (పిఎల్ఐ) పేరుతో ఆటోమోబైల్ ఇండస్ట్రీకి రూ.25,938 కోట్లు, బ్యాటరీ స్టోరేజి కోసం అడ్వాన్స్‌డ్ కెమిస్ట్రీ సెల్ (ఎసిసి)లకు 18,100 కోట్లు, మొత్తం 44,038 కోట్లు కేంద్ర బడ్జెట్‌లో కేటాయించారు. ఆర్టీసిలను ఆదుకోవడానికి నేరుగా ఒక్క రూపాయి ఇవ్వడానికి ముందుకురాని ప్రభుత్వాలు పర్యావరణం పేరుతో వేల కోట్ల రూపాయలు పెట్టుబడిదారులకు లబ్ది చేకూరుస్తున్నాయి. విద్యుత్ బస్‌ల నిర్వహణ పేరుతో మనం తిరిగి సృష్టించలేని భూమి కూడా కార్పొరేటర్లకు కట్టబెడుతున్నాయి. ఏ ప్రజా రవాణా సంస్థ అయినా ఒక శతాబ్దకాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని భూమిని సమకూర్చాలి. అదే ముందుచూపుతో ఉమ్మడి ఆర్టీసీ అనేక వేల ఎకరాల భూమిని సమకూర్చింది. ఆర్టీసి మీద అధ్యయనం చేసిన ఐఐటీ బెంగళూరు నివేదికలో కూడా ఆర్టీసి అప్పుల్లో ఉన్నప్పటికి, వేల ఎకరాల భూమిని సమకూర్చుకోవడం గొప్ప విషయమని అంగీకరించింది. హైబ్రీడ్ పద్ధతిలో విద్యుత్ బస్సుల నడపడంతో పాటు, పూర్తిగా డిపోలను ఖాళీచేసి విద్యుత్‌బస్‌ల సంస్థకు అప్పచెప్పడం కోసం పాలకులు ప్రయత్నిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 19, తమిళనాడులో 5 డిపోల స్థలాలను ఆ రకంగా ఇవ్వడానికి చూస్తున్నారు. దీన్ని వ్యతిరేకించాల్సిన అవసరం ఉన్నది. టిజీఆర్టీసిలో ఇప్పటివరకు 575 విద్యుత్ బస్‌లు నడుస్తున్నాయి. నిజామాబాద్-2, వరంగల్-2, హయత్‌నగర్, హెచ్‌సియు, నల్లగొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్‌ల నుండి విద్యుత్ బస్‌లు నడుపుతున్నారు. హైదరాబాద్‌కు పిఎమ్ ఇ-బస్ సేవా పథకం క్రింద 2000 బస్‌లు కేటాయించారు. ఈ బస్‌లు వస్తే మొత్తం హైదరాబాద్‌లో విద్యుత్ బస్‌లే అవుతాయి. పిఎమ్ఇబస్ పథకం కింద కిలోమీటర్ రూ.24 సబ్సిడీ ఇచ్చినా కి.మీ.కి ఎనిమిది రూపాయలు ఆదాయం కంటే ఎక్కువ చెల్లించాల్సి వస్తున్నది. బస్‌ల సంఖ్య పెరిగితే ఆర్టీసిపై ఆ మేరకు భారం పెరుగుతుంది. దీన్ని ఎలా భర్తీ చేస్తారు? విద్యుత్ బస్‌ల వల్ల (జిసిసి పద్ధతి వల్ల) వేలాది మంది కార్మికులు ఉద్యోగాలు ప్రమాదంలో పడ తాయి. గ్యారేజి కార్మికులు, డ్రైవర్లు ప్రధాన బాధితులుగా ఉంటే తర్వాత మిగిలిన క్యాటగిరీలు ఉంటాయి. డీజిల్‌పై పెడుతున్న ఖర్చును తగ్గించడం కోసం, వాతావరణ, శబ్దకాలుష్యాన్ని తగ్గించడం పేరుతో దేశంలోని ఆర్టీసీల్లో విద్యుత్ బస్‌లను కేంద్రం ముందుకు తెచ్చింది. అయితే విద్యుత్‌బస్ విధానంలో మౌలిక మార్పులు చేయాలని, ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎఐఆర్‌టీడబ్ల్యూఎఫ్) డిమాండ్ చేస్తోంది. అలాగే కేంద్రం విద్యుత్ బస్‌ల కోసం యజమానులకు ఇస్తున్న సబ్సిడీలను, నిధులను, వయబిలిటీ గ్యాప్ ఫండ్‌లను ఆర్టీసిలకు ఇవ్వాలని కోరు తున్నది. ఆర్టీసిలకున్న విలువైన భూములను విద్యుత్‌బస్‌ల పేరుతో ప్రయివేటు సంస్థలకు అప్పచెప్పే విధానం విరమిం చుకోవాలని హెచ్చరిస్తున్నది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్ట ప్రకారం ఇవ్వాల్సిన నిధులను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ 2025 సెప్టెంబర్ 12న 'ఆర్టీసీ పరిరక్షణ దినం' పాటించాలని పిలుపునిస్తున్నది. ఈ డిమాండ్స్‌తో కూడిన బ్యాడ్జీలను ధరించి విధులకు హాజరు కావాలని కార్మికులను కోరుతున్నది.ఈ దేశవ్యాప్త కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని టిజీఎస్‌ఆర్టీసి స్టాఫ్ అండ్‌వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేస్తున్నది

## యశోద హాస్పిటల్ లో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన గైనకాలజిస్ట్ డాక్టర్ సుంకన్న

మన గళండోన్ పట్టణంలోఆదివారం 07-09-25 న డాక్టర్ యశోద మరియు డాక్టర్ సుంకన్న గారి యశోద హాస్పిటల్ నందు చిన్న పిల్లలకు విష జ్వరాలు తగులుతున్న వేళ చిన్నారులు ఎక్కువగా అస్వస్థతకు గురవుతున్నారని చిన్నారుల తల్లిదండ్రులకు ఈ సీజన్ వ్యాధుల గురించి అవగాహన వచ్చే విధంగా ఈ విష జ్వరాలకు పిల్లల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేసే విధంగా చిన్నపిల్లల కోసం ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని మరి పిల్లల నుంచి వృద్ధుల వరకు కంటి సమస్యలు కూడా ఎక్కువగా ఉండటం వలన వాటి పట్ల కూడా తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలను తెలియజేసే విధంగా



ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని మరియు ప్రస్తుత సమాజంలో వృద్ధులకు అధికంగా మోకాళ్ల నొప్పులు కీళ్ల నొప్పులు ఎక్కువగా ఉండటం వలన వారు కూడా వారి ఆరోగ్య దృశ్య తీసుకోవాల్సిన



జాగ్రత్తల గురించి తెలియజేసే విధంగా ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని వారు తెలియజేశారు..

## శ్యాంసుందర్ మృతిపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలి

- అధికారుల నిర్లక్ష్యం వల్లే విద్యార్థి శ్యాంసుందర్ మృతి
- ఎస్సీ,ఎస్టీ, బిసి మైనారిటీ విద్యార్థి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు ఇమిడి లక్ష్మణ్ సాయి ఆరోపించారులి

మన గళండోన్ పట్టణంలో బీసీ పోస్ట్మెట్రిక్ హాస్టల్ నందు ఉంటూ ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న విద్యార్థి శ్యాంసుందర్ తెల్లవారుజామున చనిపోవడం జరిగింది విద్యార్థి శ్యాంసుందర్ మృతి పట్ల చాలా అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి అధికారులు మాత్రం ఎటువంటి చలనం లేకుండా చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారు . కావున విద్యార్థి మృతి పట్ల ఎన్నో అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి కావున వీటికి కారకులైనటువంటి అయినటువంటి ఏఎస్డబ్ల్యూ ఓ మరియు జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి మరియు హాస్టల్ వార్డెన్ వాళ్లను సస్పెండ్ చేసి వీళ్ళపై తక్షణమే చర్యలు తీసుకొని విద్యార్థి శ్యాంసుందర్ తల్లిదండ్రులకు పది లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ విద్యార్థి ఐక్యవేదిక డిమాండ్ చేస్తుంది. వెంటనే అధికారులపై చర్యలు తీసుకోకపోతే ఎస్సీ ఎస్సీ బీసీ మైనార్టీ విద్యార్థి ఐక్యవేదిక ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు



దిగాల్సి వస్తుందని హెచ్చరించారు.

## పీడీఎస్ సరుకుల అక్రమ నిల్వల పై విజలెన్స్ అధికారుల దాడులు



మనగళం, తాడిపత్రి : అనంతపురం ప్రాంతీయ నిఘా, అమలు అధికారి వైబీపీటీఏ ప్రసాద్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులతో కలసి విజలెన్స్ అధికారులు తాడిపత్రిలో దాడులు నిర్వహించారు. టౌన్ జీవీపీ కాలనీ నందు సోమన్నగారి నాగార్జున ఇంటి వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన 99 బస్తాలు పీడీఎస్ బియ్యం, 50 బస్తాలు పీడీఎస్ జొన్నలును జప్తు చేశారు. చట్టపరమైన చర్యలు నిమిత్తం తాడిపత్రి తహసీల్దార్ కు బియ్యం, జొన్నలు స్వాధీనం చేశారు. సోమన్నగారి నాగార్జునపై తాడిపత్రి పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేశారు. తనిఖీల్లో ఎస్ఐ నరేంద్ర భూపతి, సీఎస్ డీటీ పి.మల్లేష్ ప్రసాద్, వీఆర్ ఓ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలి : సిపిఐ.



మన గళం అవుకు : నంద్యాల జిల్లా అవుకు పట్టణ కేంద్రంలో అవుకు మండల సిపిఐ అధ్యక్షుడు నాగాంజనేయులు ఆధ్వర్యంలో అవుకు మండలం తహసిల్దార్ కార్యాలయం ఎదుట రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని నిరసన తెలిపారు. అనంతరం స్థానిక తహసిల్దార్ మల్లికార్జున్ రెడ్డి కి వినతి పత్రం అందించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ అవుకు మండలంలో వేల ఎకరాలు సాగులో ఉండడంతో రైతులకు యూరియా కొరత ఏర్పడిందన్నారు, ఇప్పటికైనా జిల్లా అధికారులు యూరియా బ్లాక్ మార్కెట్ కు తరలిపోకుండా అడ్డుకొని రైతు సేవ కేంద్రం ద్వార రైతుకు సకాలంలో యూరియాను అందుబాటులో ఉంచి రైతులకు నిర్దేశించిన రేట్లలో అమ్మి రైతులను ఆదుకోవాలని భారత సిపిఐ పార్టీ తరపున కోరడమైందని నాగాంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ, వేములపాడు సుబ్బరాయుడు, సునీల్ , అంది రమేష్ , రజాక్ భాష రైతులు పాల్గొన్నారు.

## సీతమ్మ తండా గ్రామ అంగన్వాడి కేంద్రానికి ఆట వస్తువులు ఉచితంగా అందజేసిన జనసేన నాయకుడు ఆలా మోహన్ రెడ్డి

మన గళండోన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని, ఈ రోజు డోన్ పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ప్యాపిలి మండలం సీతమ్మ తండా గ్రామంలో అంగన్వాడి కేంద్రానికి అవసరమైన ఆటవస్తువులు, కుర్చీలు, టేబుళ్లు తదితర సామగ్రిని గౌరవనీయులు డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య



ప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా సంబంధిత అధికారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అలా మోహన్ రెడ్డి, లక్ష్మణ్ నాయక్ ,



సంబంధిత అధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

మనగళం, కల్లూరు : పాణ్యం నియోజకర్గానికి చెందిన 52 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఏకంగా రూ. 42,73,515 చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కష్టాల్లో ఉన్న ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ కొండంత అండగా నిలుస్తుందన్నారు. అర్హులందరికీ ప్రభుత్వ ఫలాలు అందజేయడమే తమ లక్ష్యమన్నారు.



# ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం తగదు

**- నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్**



మనగళం, నంద్యాల : ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం తగదని, ఎప్పటికప్పుడు పరిష్కరించాలని నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ కార్యక్రమం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డీఆర్ఓ, డీఆర్డిఏపీడీ తదితర అధికారులు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ సి .విష్ణు చరణ్ మాట్లాడుతూ బాధితుల వినతులకు సంబంధించి అధికారులు క్షేత్ర స్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు పరిష్కరించాలన్నారు. అర్జీలు పెండింగ్ లేకుండా రీఓపెన్ కాకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. క్రింది స్థాయి సిబ్బందిపై ఆధారపడకుండా స్వయంగా అధికారే బాధితులతో మాట్లాడి అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమస్యలు పరిష్కరించాలన్నారు. ఎండార్స్ ఇచ్చిన అర్జీలకు జిల్లా అధికారులు ఖచ్చితంగా పరిశీలించాలన్నారు. ఎవరైనా అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదన్నారు. అలాగే అర్జీలు బియాండ్ ఎస్ ఎల్ ఏ లోకి వెళ్లకుండా నిర్దేశించిన గడువు లోపల పరిష్కరించాలన్నారు.

**40 సెంట్లను ఆన్ లైన్ చేయించండి**

డోన్ మండలం, చిన్నమల్కాపురం గ్రామానికి చెందిన వి. పుల్లమ్మ సర్వే నెంబర్ 181/4 లో 4 ఎకరాల భూమి తమ పేరు మీద ఉందని చెప్పారు. ఈ భూమికి సంబంధించి 3.60 ఎకరాలు మాత్రమే ఆన్లైన్ లో ఎక్కిందని, మిగతా 40 సెంట్లు ఆన్లైన్లో ఎక్కించాలని జాయింట్ కలెక్టర్ కు అర్జీ సమర్పించారు. సర్వేనెంబర్ 631 లో 1.45 ఎకరాలు ఉందని ఆత్మకూరు మండలం, వడ్లరామాపురం గ్రామానికి చెందిన కె. సరోజమ్మ తెలిపారు. తన భూమికి కొత్త పాస్ బుక్కులు మంజూరు చేయాలని జాయింట్ కలెక్టర్ కు అర్జీ సమర్పించారు. పాణ్యం మండలం, కొండజూటూరు గ్రామానికి నంద్యాల ఆర్టీసీ డిపో నుండి గోరుకల్లకు వెళుతున్న బస్సును మా గ్రామం వరకు సాగించాలని ఆ గ్రామస్తుడు కె. శ్రీనివాసరావు అర్జీ సమర్పించారు. గత మూడు సంవత్సరాల నుంచి తనకు వస్తున్న వికలాంగుల పెన్షన్ను తొలగించారని కొత్తపల్లి మండలం, కొత్తపల్లి గ్రామానికి చెందిన కె.భారతి ఆందోళన వ్యక్తం చేశారు. తిరిగి తనకు పెన్షన్ పునరుద్ధరించాలని జాయింట్ కలెక్టర్ కు అర్జీ సమర్పించారు. వివిధ సమస్యలపై జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు 284 అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.

# లోకకల్యాణార్ధం శ్రీశైలంలోని పంచమఠాలలో పూజాదికాలు

మనగళం శ్రీశైలం : లోక కల్యాణార్థం పంచమఠాలలో ఈ రోజు (08.09.2025) ఉదయం విశేషంగా అభిషేకం, పుష్పార్చనలు జరిపించబడ్డాయి. ముందుగా ఘంటామఠంలో ఆ తరువాత వరుసగా భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధర మఠాలలో ఈ పూజాదికాలు జరిపించడం జరిగింది. కాగా ఈ రోజు జరిగిన విశేషపూజాదికాలలో ముందుగా అర్చకస్వాములు లోకకల్యాణ సంకల్పాన్నిపఠించారు. ఈ సంకల్పంలో దేశం శాంతి సౌభాగ్యాలతో విలసిల్లాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి దేశం పాడిపంటలతో తులతూగాలనీ, జనులందరికీ ఆయురారోగ్యాలు కలిగి వారికి అకాల మరణాలు రాకుండా ఉండాలనీ, దేశంలో అగ్నిప్రమాదాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని ఘంటామఠంలోని గణపతికి పూజాదికాలు నిర్వహించబడ్డాయి. తరువాత అన్ని మఠాలలో సంప్రదాయబద్ధంగా అభిషేకాది అర్చనలను నిర్వహించబడ్డాయి. కాగా శ్రీశైల సంస్కృతిలో చాలాకాలం పాటు మఠాలు ప్రధానపాత్ర పోషించాయి. ప్రస్తుత సాధారణశకం 7వ శతాబ్దం నుంచి నిర్మించబడ్డ ఈ మఠాలు, గర్భాలయం, అంతరాలయం, ముఖమండపం లాంటి నిర్మాణాలను కలిగివుండి, చూడటానికి ఆలయాల మాదిరిగానే కనిపిస్తాయి. కొన్ని శతాబ్దాల నుండి కూడా ఈ మఠాలన్నీ క్షేత్ర ప్రశాంతతలోనూ, ఆలయ నిర్వహణలోనూ, ఆధ్యాత్మికపరంగా, భక్తులకు సదుపాయాలను కల్పించడంలోనూ ప్రధాన భూమికను వహించాయి. శ్రీశైలంలో కొన్ని మఠాలు కాలగర్భములో కలిసిపోగా, ప్రస్తుతం ఆలయానికి దగ్గరలో వాయువ్య భాగాన ఘంటామఠం, భీమశంకరమఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠం, సారంగధరమఠం అనే మఠాలు పంచమఠాలనే పేర్లతో పిలువబడుతున్నాయి. కాగా శిథిలావస్థలో ఉన్న ఈ మఠాలలో ఘంటామఠం, విభూతిమఠం, రుద్రాక్షమఠాలను దేవస్థానం పూర్తిగా పునరుద్ధరించింది. ప్రాచీన నిర్మాణశైలికి ఎలాంటి విఘాతం కలుగకుండా ఈ పునర్నిర్మాణ పనులు పూర్తి చేయబడ్డాయి. అదేవిధంగా భీమశంకర మఠానికి తగు



మరమ్మతులు కూడా చేయబడ్డాయి. ఈ మఠాలలోని దేవతామూర్తులకు నిత్యధూపదీప నివేదన కైంకర్యాలు జరిపించడం జరుగుతుంది.



# అక్రమ కేసులు పెడితే రైతులకు అండగా వైయస్సార్ లీగల్ సెల్

మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లాలో రైతులపై అక్రమ కేసులు పెడితే వారి పక్షాన వైఎస్సార్సీపీ లీగల్ సెల్ న్యాయపోరాటం చేస్తోందని జిల్లా ప్రధాన కార్యదర్శి మిరపకాయల ప్రభాకర్ అన్నారు. రాష్ట్రంలోని ప్రజల హక్కులను కూటమి ప్రభుత్వం కాలరాస్తోందని ఆయన మండిపడ్డారు. సి.బెలగల్ మండలం పోలకల్ గ్రామానికి చెందిన రైతులు గుండ్లకొండ కృష్ణ, గుండ్లకొండ వెంకట నాయుడు లకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముద్ర వేసి వారిపై కేసులు బనాయించడం సిగ్గుచేటని ధ్వజమెత్తారు, తప్పుడు కేసులు బనాయించి వేదించే దుష్ట సంప్రదాయానికి ఈ ప్రభుత్వం తెరదీసిందని, ప్రభుత్వం వెంటనే వారిపై కేసులు తొలగించాలని డిమాండ్ చేస్తున్నామని ఆయన అన్నారు. రైతులపై ప్రభుత్వం పార్టీ ముద్ర వేసి వేధించడం మంచిది కాదు రైతులపై అక్రమ కేసులు పెడితే సహించేది లేదని, రైతులపై అక్రమ కేసులు బనాయిస్తే జిల్లాలో రైతులకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతులకు అండగా ఉంటుందని, గిట్టుబాటు ధర లేక ఆత్మహత్య ప్రయత్నాల కు పాల్పడిన రైతులను వేధించడం ఎంతవరకు న్యాయమని, రైతులకు గిట్టుబాటు ధర వచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నించాలి. కర్నూలు మార్కెట్ యార్డులో జరుగుతున్న మోసాల పై దృష్టి పెట్టి అందుకు సంబంధించిన వారిపై కేసులు నమోదు చేయలేదు గాని గిట్టుబాటు ధర లేదని ఆత్మహత్య ప్రయత్నం చేస్తే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చూస్తూ ఊరుకోదని ఆయన హెచ్చరించారు. ఈ తరహా వ్యవహారాలు




పూర్తిగా విడనాడాలని, రైతు పక్షాన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు

# ఆర్%బి అధికార్ల నిర్లక్షమే ప్రమాదాలకు కారకులు ఇప్పటికైనా రోడ్లను సరిచేయండి

మన గళం కోడుమూరు: కోడుమూరు పట్టణంలోని ప్రధాన రహదారి అయినటువంటి కర్నూలు బళ్లారి రహదారి రోడ్డుకు పలుచోట్ల పెద్ద గుంతల మాయంగా మారడానికి ఆర్%డ%బి అధికార్ల నిర్లక్ష్యమే కారణమని భారత కమ్యూనిస్ట్ పార్టీ నాయకులు రాజు, శేషుకుమార్ లు విమర్శించారు. రహదారిపై గుంతలను పూడ్చి వేయాలని వినతిపత్రం ఇవ్వడానికి సోమవారం ఆర్ %డ%బి కార్యాలయానికి వెళ్లగా అక్కడ అధికార్లు లేకపోవడంతో వినతిపత్రం కుర్చీకి అతికించారు. అనంతరం సోమప్ప సర్కిల్ లో సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన రహదారి గుంతల మాయంగా మారినా అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. వాహనదారులు గుంతలను తప్పించబోయి తమ వాహనాలను రహదారికి ఇరువైపులా గల అంగళ్ళలోకి రావడం, దుమ్ము, దూళి ల కారణంగా అనారోగ్యాల భారీన పడుతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఆర్%డ%బి అధికార్లు వెంటనే స్పందించి రహదారిపై గుంతలను పూడ్చుకుంటే భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో కార్యాలయం ముందు ఆందోళనకు దిగుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సలాం, వాసు, గిరి యాదవ్, నరసింహ యాదవ్,ఎఐ ఎస్ఎఫ్ నాయకులు రంగస్వామి,ఆటో యూనియన్ నాయకులు మధు, ఖాజా, రామ్ గోపాల్, సిపిఐ నాయకులు హనుమంతు, ఈశ్వరయ్యాచారి తదితరులు పాల్గొన్నారు.






# వార్డెన్ నిర్లక్ష్యం తో నిండు ప్రాణం బలి



**- భావితరాలకు బంగారు భవితను అందించే విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న డోన్ మండల విద్య అధికారులు మరియు వార్డెన్ లు**

మన గళండోన్ పట్టణం లో శ్రీరామ్ నగర్ లో ఉన్న బీసీ హాస్టల్ లో విద్యార్థి చనిపోవడం ఇది ముమ్మాటికీ వార్డెన్ మరియు విద్య అధికారి పర్యవేక్షణ లోపము వలన జరిగింది అని స్పష్టంగా అర్థం అవుతుంది అని బీజేపీ నాయకులు అన్నారు, అక్కడ ఉన్న హాస్టల్ కు రాత్రి సమయం లో వార్డెన్ అందుబాటులో ఉండరు అని, కనీసం వాచ్మెన్ కూడా 4సంవత్సరాలనుండి లేరు అని అక్కడ ఉన్న విద్యార్థులు చెప్పడం జరిగింది, రాత్రి సమయం లో విద్యార్థులు తప్ప ఎవరు ఉండరు అని చెప్పారు, ఇలా విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన వార్డెన్ పై మండలం విద్యాధికారి పై వెంటనే శాఖ పరమైన చెర్యలు తీసుకోవాలి అని ప్రభుత్వం కు చెడ్డపేరు తెచ్చే అధికారులను కూటమి ప్రభుత్వం ఉపేక్షించదు అని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యాయులు కొత్తకాపు హేమసుందర్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమం లో జిల్లా విశ్వకర్మ ఇంప్లిమెంటేషన్ మెంబెర్ ఆర్మీ రామయ్య, ఓబీసీ జిల్లా నాయకులు కె. నాగార్జున, ముదిరాజ్ లక్ష్మీనారాయణ మరియు బీజేపీ నాయకులు పాల్గొన్నారు

## విద్యార్థులకు, తల్లిదండ్రులకు పోలీసుల వారి విజ్ఞప్తి

మన గళండోన్ 1. ఈ రోజు 08.09.2025 న ఉదయం సుమారు 6 గం. సమయంలో డోన్ శ్రీరామ్ నగర్ %దీజ% హాస్టల్ పక్కన ఉన్న బాత్రూమ్ లో, ప్రభుత్వ జూనియర్ కళాశాల, డోన్ లో చదువుతున్న ప్రథమ సంవత్సర ఎం.పి.సి విద్యార్థి శ్యామ్ సుందర్ వయస్సు 16 సం లు ఆత్మహత్య చేసుకున్న దురదృష్టకర సంఘటన చోటుచేసుకుంది.

2. ఈ ఘటనపై డోన్ పోలీసులు కేసు నమోదు చేసినారు. తదుపరి మండల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, డోన్ గారు శవ పంచనామ నిర్వహించారు. కేసు ప్రాథమిక దర్యాప్తు అనంతరం మరియు టీం ఆఫ్ డాక్టర్ల పోస్ట్ మార్టం నివేదిక ప్రకారం ఇది స్పష్టమైన సొంతం గా ఉరివేసుకొని చనిపోయిన కేసు గా తెలిసింది.

3. విచారణలో, విద్యార్థి శ్యామ్ సుందర్ ఒంటరి స్వభావం కలవాడు అని తెలిసింది, అతని తో చనువుగా ఉండే అతని అన్నయ్య వేరే కాలేజీ కి వెళ్లిన తర్వాత అతను మరింతగా ఒంటరితనం అనుభవించాడు.

4. అతను హాస్టల్ లో ఉండడానికి ఇష్టపడకపోగా, తన పెద్ద నాన్న గారికి కూడా హాస్టల్ లో ఉండాలనిపించడం లేదని చెప్పాడు. రెండునెలల క్రితం హాస్టల్ లో చేరినా, తన భావాలను ఎప్పుడూ స్నేహితులతో పంచుకోలేదు.

5. సంఘటన స్థలాన్ని ఎఫ్. ఎస్. ఎల్ టీమ్, కర్నూలు వారు వచ్చి ఆధారాలు సేకరించారు. సీసీ కెమెరా ఫుటేజ్ లో అతను ఒంటరిగా బాత్రూమ్ లోకి వెళ్లినట్లు, తదుపరి అక్కడే ఉరివేసుకున్నట్లు ప్రాథమికంగా తెలుస్తున్నది.

**తల్లితండ్రులకు పోలీసుల విజ్ఞప్తి:**

6. ఈ సంఘటన ద్వారా తల్లిదండ్రులు తమ పిల్లలతో స్నేహపూర్వకంగా మాట్లాడి, వారిపై మార్కులు లేదా చదువులో ఒత్తిడి చేయకుండా కౌన్సెలింగ్ చేయాలి. వారి సమస్యలను ఓపికతో వినాలని, తద్వారా పిల్లలకు వారి సమస్యలను తీర్చడం ద్వారా వారు ఇటువంటి చర్యలకు పాల్పడకుండా ఉంటారు.

7. హాస్టల్ వార్డెన్లు మరియు విద్యార్థులు కూడా, ఎవరు డిప్రెషన్ లేదా బాధాకరమైన మూడ్ లో ఉన్నా వారితో మాట్లాడి ప్రోత్సహించి కౌన్సెలింగ్ చేయాలి. అవసరమైతే వెంటనే తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వాలి.

**విద్యార్థులకు పోలీసుల విజ్ఞప్తి:**

8. విద్యార్థులు చిన్న చిన్న కారణాలకై ఆత్మహత్య వంటి అతి దారుణ చర్యలకు పాల్పడకూడదు. జీవితం అమూల్యం, ఎప్పుడూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్నేహితులు వారి ఉన్నతి కై పాటుపడుతుంటారు, వారి సహాయం కోసం అందుబాటులో ఉంటారు అనే విషయం మరిచి పోవద్దు,

# వెళ్లిపోతున్న విదేశీ నిధులు

మన గళం,భారతీయ స్టాక్ మార్కెట్లలో గత కొంతకాలంగా ప్రతికూల సెంటిమెంట్ కొనసాగుతోంది. ఫలితంగా మన మార్కెట్ల నుంచి విదేశీ ఇన్వెస్టర్లు భారీగా నిధులను వెనక్కి తీసుకెళ్తున్నారు. డిపాజిటరీ డేటా ప్రకారం, సెప్టెంబర్ మొదటి వారంలో ఇప్పటివరకు విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు(ఎఫ్‌పీఐ) రూ. 12,257 కోట్ల విలువైన నిధులను ఉపసంహరించుకున్నారు. ఇందుకు ప్రధానంగా భారత్‌పై అమెరికా విధిస్తున్న సుంకాలు, డాలర్ మారకం బలంగా ఉండటం, కొనసాగుతున్న భౌగోళిక రాజకీయ పరిణామాలు కారణాలుగా ఉన్నాయి. గత నెలలో ఎఫ్‌పీఐలు రూ. 34,990 కోట్లను, అంతకుముందు జూలైలో రూ. 17,700 కోట్లను ఉపసంహరించుకున్నారు. దీంతో 2025లో ఇప్పటివరకు మొత్తం రూ. 1.43 లక్షల కోట్ల విదేశీ నిధులు మన ఈక్విటీల నుంచి వెళ్లాయని డిపాజిటరీ డేటా పేర్కొంది. రానున్న వారంలోనూ అమెరికా ఫెడ్ రేట్ల కోతపై వస్తున్న ఊహాగానలు, అమెరికా లేబర్ డేటా, ఆర్‌బీఐ రేట్లను తగ్గిస్తుందనే అంచనాలు, భారత రూపాయి మారకం వంటి అంశాలు ఎఫ్‌పీఐల నిధుల ఉపసంహరణపై ప్రభావితం చూపుతాయని మార్కెట్ విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, తాజాగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కొత్త జీఎస్టీ సంస్కరణల కారణంగా వ్యవస్థలో గిరాకీ పుంజుకుంటుందని, ప్రభుత్వం ఆదాయం మెరుగుపడుతుందనే అంచనాలున్నాయి. దీనికితోడు విధానపరమైన సంస్కరణలు ఎఫ్‌పీఐలను తిరిగి ఈక్విటీల్లో పెట్టుబడులను ఆకర్షించవచ్చని మార్నింగ్‌స్టార్ ఇన్వెస్ట్‌మెంట్ అసోసియేట్ డైరెక్టర్ హిమాన్షు శ్రీవాస్తవ వెల్లడించారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# కర్నూల్ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కోడుమూరు ఎమ్మెల్యే శ్రీ బొగ్గుల దస్తగిరి విలేకరుల సమావేశం

మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్క రెడ్డి మరియు కే డి సి సి బి చైర్మన్ శ్రీ డి.విష్ణువర్ధన్ రెడ్డి మరియు నంద్యాల జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర కలిసి నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసిపి నాయకులు ఉల్లి రైతులను ఆదుకోవడం లేదంటూ ఉల్లి ధరలు తగ్గాయంటూ దుష్ప్రచారాలు చేస్తున్నారు. సి.బెలగల్ మండలం పొలకల్ గ్రామంలో ఖాళీ పురుగుమందు డబ్బాలో మద్యం పోసి తాగిన వైసిపి కార్యకర్తలు పురుగుమందు డబ్బాలో మద్యం పోసుకుని తాగిన గుండ్లకొండ కృష్ణ, వెంకట్ రాముడు అనే ఉల్లి రైతుల మేము ఆత్మహత్య చేసుకుంటున్నామంటూ సెల్ఫీ వీడియోలు తీయించడం వైసిపి పార్టీ నీచమైన దిగజారు తనానికి నిదర్శనమని తెలిపారు కోడుమూరు నియోజకవర్గంలో పొగాకు రైతులను గిట్టుబాటు ధర లేక ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని డి విష్ణువర్ధన్ రెడ్డి మరియు నేను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి ఐ టి సి కంపెనీ ద్వారా పొగాకు కొనుగోలు చేసేలా చేశామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు అలాగే వైసీపీ సృష్టించిన నకిలీ రైతుల డ్రామా బాగోతం అని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకున్నారని తెలిపారుమొన్నటి వరకు రైతులకు యూరియా అందుబాటులో లేదని ఫేక్ ప్రచారాలు చేశారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం రైతుల డిమాండ్ మేరకు జిల్లా రైతులకు 3200 టన్నుల యురీరియా అందుబాటులో ఉందని రైతులకు ఎలాంటి ఇబ్బంది లేదని ఉల్లిగడ్డ రైతులకు గిట్టుబాటు ధర 1200 ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఇప్పటికైనా వైసిపి దిగజారుడు రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. గతంలో వైసీపీ పార్టీ కక్షపూరిత రాజకీయాలు దౌర్జన్యాలు అరాచకాలు చేశారని



ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయలేదన్నారు ఇప్పుడు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలన్నీ పెన్షన్ల పెంపు, తల్లికి వందనం,అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,మెగా %ఞూజ%, ఇలా సూపర్ సిక్స్ హామీలు 90% పూర్తి చేసి మాట నిలబెట్టుకున్న ఈ ప్రభుత్వంపై జీర్ణించుకోలేక వైసీపీ పార్టీ వారు విమర్శలు చేస్తున్నారు అని మాట్లాడారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు

# వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారాలు మానుకోవాలి మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి

మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో స్థానిక టిడిపి శ్రేణులు ఆధ్వర్యంలో పత్రికా సమావేశం జరిగింది వైసిపి నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలని టిడిపి కోడుమూరు మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి అన్నారు. పోలకల్ గ్రామంలో వైసీపీ నాయకుల సూచనల మేరకే కొందరు వ్యక్తులు మద్యం సేవించి కాళీ మందు డబ్బాలను చూపించారని ఇలాంటి చేష్టలు మానుకోవాలని దుయ్యబట్టారు. సాగునీరు తాగునీటి కోసం రాత్రి 11 గంటలకు వచ్చి కలెక్టర్కు ఫోన్ చేసి నీటి సమస్యను తీర్చిన ఘనత ఒక విష్ణువర్ధన్ రెడ్డికే దక్కుతుందని ఆయన వివరించారు. ఈ సందర్భంగా కోడుమూరు పట్టణ అధ్యక్షులు గంగాధర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ 90 శాతం హామీలను నెరవేర్చడం వలన వచ్చే పంచాయతీ ఎలక్షన్లలో పట్టుకోల్పోతామని భయంతోనే ఇలాంటి ఆకతాయి చేష్టలు చేస్తున్నారని మద్యం మత్తులో చేసే అతి చేష్టలు వారికి తగవని అన్నారు. హాస్పిటల్లో డాక్టర్లు కూడా వారు మద్యం తాగారని పురుగుల మందు తాగలేదని డాక్టర్లు చెప్పారని వెల్లడించారు. అభివృద్ధి కార్యక్రమాలలో వైసీపీ నాయకులు అడ్డుపడుతున్నారని వీరబడ్డారు రైతు సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని వెల్లడించారు పగటి కలలు మాని ప్రజల అభివృద్ధి నిజమైన ప్రజా



సమస్యలపై పోరాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోరంట్ల మధు ఎల్లప్ప నాయుడు పురుషోత్తం రెడ్డి శంకర్ రెడ్డి మాల మునిస్వామి, రవీంద్ర గౌడ్ అయ్యప్ప బలరాం తదితరులు పాల్గొన్నారు

# జీఎస్టీ రేట్ల కోత.... సెప్టెంబర్ 22లోగా చేయాల్సిందే

మన గళం : వస్తు, సేవల పన్ను జీఎస్టీలో చేపట్టిన సంస్కరణలను ప్రజల సంస్కరణగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అభివర్ణించారు. జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణతో దేశంలోని ప్రతి కుటుంబానికి ప్రయోజనం కలుగుతుందన్నారు. వినియోగం పెరుగుతుందని, దీంతో దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. అయితే, జీఎస్టీ రేట్లను తగ్గించినప్పటికీ అది ప్రజలకు చేరవేయడంలో కంపెనీలు, హోటళ్లు, దుకాణదారులు జాప్యం చేయవచ్చన్న ఆందోళనలు నెలకొన్నాయి. ఈ అంశంపై నిర్మలా సీతారామన్ కీలక వ్యాఖ్యలు చేశారు. జీఎస్టీ రేట్ల తగ్గింపు ప్రయోజనాన్ని ప్రజలకు చేరవేసేందుకు తానే వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తానని స్పష్టం చేశారు. నేరుగా తానే రంగంలోకి దిగి ఈ విషయాన్ని పర్యవేక్షిస్తూ ఉంటానని, కచ్చితంగా ప్రజలకు అందేలా చూస్తామన్నారు. పరిశ్రమ సైతం ఇప్పటికే జీఎస్టీ రేట్ల కోతలపై సానుకూలతలు చూపించినట్లు చెప్పారు నిర్మలా సీతారామన్. ఈ నిర్ణయం తీసుకున్న కొద్ది రోజుల్లోనే కార్ల తయారీ సంస్థల నుంచి బీమా కంపెనీలు, షూ, దుస్తుల బ్రాండ్లు ధరల తగ్గింపును ప్రకటించాయని పేర్కొన్నారు. కొత్త జీఎస్టీ రేట్లు అమలులోకి వచ్చే సెప్టెంబర్ 22వ తేదీ నాటికి మిగిలిన సంస్థలూ దీనిని అనుసరించే అవకాశాలు ఉన్నాయన్నారు. సెప్టెంబర్ 22 నుంచి కచ్చితంగా తగ్గించిన రేట్లను అమలు చేయాల్సిందేనన్నారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల ప్రారంభం నాటి నుంచే జీఎస్టీ కొత్త రేట్లు అమలులోకి వస్తాయని, అప్పటి నుంచి సబ్బుల నుంచి కార్ల వరకు, ఎయిర్ కండిషనర్ల నుంచి షాంపులు, ట్రాక్టర్ల వరకు మొత్తం 400 ఉత్పత్తుల వరకు ధరలు దిగివస్తాయని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. వ్యక్తిగత ఆరోగ్య జీవిత బీమా ప్రీమియం పన్ను రహితంగా మారుతుందన్నారు. రూపాయి కూడా జీఎస్టీ కట్టాల్సిన అవసరం రాదని, దీంతో ప్రీమియం దిగువస్తుందని చెప్పారు. అయితే, హానికర ఉత్పత్తులు, అల్ట్రా లగ్జరీ వస్తువులపై కొత్త శ్లాబూ 40 శాతం ప్రకారం జీఎస్టీ అమలవుతుందన్నారు, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన తాజా జీఎస్టీ సంస్కరణలు 140 కోట్ల మంది ప్రజల జీవితాలను తాకుతాయన్నారు.




# కార్లపై రూ. 2.40 లక్షల వరకు తగ్గింపు ప్రకటించిన హ్యుందాయ్



మన గళం,కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జీఎస్టీ రేట్ల కోత ప్రయోజనాలను వాహన తయారీ కంపెనీలు కస్టమర్లకు బదిలీ చేయడం ప్రారంభించాయి. ఇప్పటికే టాటా మోటార్స్, మహీంద్రా, టయోటా కిర్లోస్కర్, రెనో ఇండియా కంపెనీలు తగ్గింపు వివరాలను వెల్లడించగా, ఇదే బాటలో హ్యుందాయ్ కూడా నిలిచింది. ఆదివారం నాటి అధికారిక ప్రకటనలో హ్యుందాయ్ మోటార్ ఇండియా తన పోర్ట్‌ఫోలియోలోని కార్ల ధరలను గరిష్ఠంగా రూ. 2.40 లక్షల వరకు తగ్గించినట్టు వెల్లడించింది. ఈ తగ్గింపు వెర్నాపై రూ. 60,640 నుంచి ప్రీమియం ఎస్‌యూవీ టక్సన్‌పై రూ. 2.40 లక్షల వరకు ఉంటుందని తెలిపింది. కొత్త ధరలు సెప్టెంబర్ 22 నుంచి వర్తిస్తాయని పేర్కొంది. జీఎస్టీ సంస్కరణలు వాహన పరిశ్రమకు ఊతమివ్వడమే కాకుండా లక్షలాది మంది కస్టమర్లకు సరసమైన ధరలో వాహనాలు లభిస్తాయని హ్యుందాయ్ మోటార్ ఇండియా ఎండీ ఉన్సూ కిమ్ చెప్పారు. ఇదే సమయంలో దేశీయ వాహనాల తయారీ సంస్థ టాటా మోటార్స్ కమరషియల్ వాహనాల ధరలను కూడా సవరించినట్టు ప్రకటించింది. జీఎస్టీ తగ్గింపు పూర్తి ప్రయోజనాలను వినియోగదారులకు అందిస్తామని కంపెనీ స్పష్టం చేసింది. కంపెనీ తన కమర్షియల్ వాహనాల ధరలను రూ. 30,000 నుంచి రూ. 4.65 లక్షల వరకు తగ్గించినట్టు పేర్కొంది.

# కేవలం డాలర్‌తో పోలిస్తేనే రూపాయి విలువ బలహీనం



మన గళం,ఇటీవల భారత కరెన్సీ రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే రికార్డు స్థాయిలో పతనమైంది. తొలిసారిగా డాలర్‌తో రూపాయి రూ. 88 మార్కు దాటిన తర్వాత మరింత కనిష్టానికి విలువ క్షీణిస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ భారత కరెన్సీ రూపాయి విలువ పతనంపై స్పందించారు. డాలర్‌తో పోలిస్తే రూపాయి మాత్రమే కాదు, ఇతర దేశాల కరెన్సీలు కూడా బలహీనంగా ఉన్నాయని చెప్పారు. అయితే, డాలర్‌తో పోల్చినప్పుడే రూపాయి మారకం ఎక్కువ బలహీనపడింది. ఇతర కరెన్సీలతో చూస్తే బలంగా ఉంది. ఇది కూడా డాలర్ బలపడేందుకు మరో కారణం. ఇతర కరెన్సీలతో పోల్చినప్పుడు భారత రూపాయి ఈ స్థాయిలో ప్రభావితం కాలేదని ఆమె స్పష్టం చేశారు. అందుకే కరెన్సీ మారకంపై ప్రత్యేక దృష్టి సారించామని ఆర్థిక మంత్రి వివరించారు. ప్రభుత్వం రూపాయి మారకపు రేటును నిశితంగా గమనిస్తోంది. ఇదివరకు అంతర్జాతీయ పరిణామాలు రూపాయి బలహీనతను ప్రభావితం చేయగా, ఇటీవల దేశీయ పరిణామాల వల్ల కూడా మారకం రేటు హెచ్చుతగ్గులకు కారణమవుతోందన్నారు. కాగా, శుక్రవారం ఇంట్రాడేలో భారత రూపాయి రూ. 88.38 వద్ద చారిత్రాత్మక కనిష్టానికి పడిపోయింది. అమెరికా సుంకాల ప్రభావం కారణంగానే ఈ స్థాయి పతనం నమోదైంది. ఇందుకు ప్రధానంగా భారత వస్తువులపై అమెరికా అధిక సుంకాలను విధించడం, ఫలితంగా ఎగుమతులపై ప్రతికూల ప్రభావం, విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు పెద్ద ఎత్తున మన మార్కెట్ల నుంచి నిధులను వెనక్కి తీసుకెళ్లడం వంటి పరిణామాలు ఇందుకు ప్రధాన కారణాలుగా ఉన్నాయి. అయితే, ప్రభుత్వ రంగ బ్యాంకుల ద్వారా భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) జోక్యం చేసుకుని నష్టాలను పరిమితం చేయగలిగింది.

# భారత్‌లో చిన్న ఈవీ కార్లను తీసుకొస్తాం:

మన గళం : భారత్ మార్కెట్లో సరసమైన, చిన్న ఎలక్ట్రిక్ కార్లకు మంచి భవిష్యత్తు ఉంటుందని భావిస్తున్నామని ప్రముఖ కార్ల తయారీ కంపెనీ ఫోక్స్‌వ్యాగన్ అభిప్రాయపడింది. మెరుగైన వ్యూహంతో ఈ విభాగంలో వాహనాలను తీసుకొచ్చేందుకు భాగస్వాములతో చర్చిస్తున్నామని కంపెనీ సీఈఓ ఆలివర్ బ్లూమ్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఓ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. ఇటీవల ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణలతో ఇప్పటికే ప్రపంచంలో మూడో అతిపెద్ద వాహన మార్కెట్‌గా ఉన్న భారత్, మరింత ఆకర్షణీయంగా మారుతుంది. ఎలక్ట్రిక్ చిన్న కార్ల విభాగంలో 'ఐడీ క్రాస్ కాన్సెప్ట్ కింద కంపెనీ స్కోడా కాంపాక్ట్ ఎస్‌యూవీ మోడల్ ఎపిక్‌తో పాటు, పోలో, కుప్రా కార్లను తీసుకురానుంది. ఎలక్ట్రిక్ అర్బన్ కార్ ఫ్యామిలీ కింద సరసమైన ధరలో వివిధ బ్రాండ్లలో ఎంట్రీ లెవల్ ఎలక్ట్రిక్ కార్లపైనా పనిచేస్తున్నామని ఆయన వివరించారు. ఈ సందర్భంగానే ఆయన భారత మార్కెట్‌పై ఆశాభావం వ్యక్తం చేశారు. భారత్ మార్కెట్ కోసం చిన్న ఈవీ కార్లను తీసుకొస్తామని తెలిపారు. అయితే, ప్రీమియం, లగ్జరీ కార్ల విభాగంలోనూ అవకాశాలను వదులుకోమని స్పష్టం చేశారు.

# డైరెక్టర్ నగరూరుకు...ఘన సన్మానం

-సర్వత్రా వెల్లువెత్తిన..అభినందనలు






(మన గళం, కర్నూలు) : ఏ.పి.ఎడ్యుకేషన్, వెల్ఫేర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నగరూరు రాఘవేంద్రకు పలువురు ప్రముఖుల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల తాజాగా ఆ కార్పొరేషన్ డైరెక్టర్లను నియమిస్తూ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో భాజపా తరపున రాష్ట్రం నుంచి డైరెక్టర్ గా నియ మితులైనది కేవలం ఒక్క నగరూరు రాఘవేంద్రే కావడం తో సర్వత్రా అభినందనల పర్వం ఊపందుకుంది. గత రెండు రోజులుగా ప్రజాప్రతినిధులు, వైద్యులు, ఇంజనీర్లు..ఇలా రక, రకాలుగా ఆయనను కలిసి,పలువురు అభినందిస్తున్నారు. నగరంలోని స్థానిక అవోపాభవన్ లో ఆర్య వైశ్యులు నేత నగరూరు రాఘవేంద్ర ను ఘనంగా సన్మానించారు. ఈ










కార్యక్రమానికి రాజ్యసభ మాజీ సభ్యుడు టి.జి.వెంకటేష్, రాష్ట మంత్రివర్యులు టి.జి.భరత్,తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై డైరెక్టర్ నగరూరు రాఘవేంద్రను ఘనంగా శాలువా తో సత్కరించి, పూల మాలలు వేసి,అభినందించారు. కార్యక్రమం లో అవోపా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు పువ్వాడ చంద్రశేఖర్, పారిశ్రామికవేత్త టి.జి.శివరాజ్, అవోపా అధ్యక్షుడు లక్ష్మి నారాయణ, కార్యదర్శి మురళి, అవోపా మహిళా అధ్యక్షురాలు బి. అనితాదేవి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం నగరంలోని స్థానిక నరసింహారెడ్డి నగర్‌లో ఉన్న సుమన్ టీవీ స్టూడియోలో బి.జె.వై.ఎం.రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ రెడ్డి,తదితరులు డైరెక్టర్ నగరూరు రాఘవేంద్రను శాలువాతో సత్కరించి,పుష్పగుచ్ఛాన్ని అందజేసి, అభినందనలు తెలిపారు. ఇలాంటి పదవులు మరెన్నోఅధిరోహించి, ఆ పదవులకే వన్నె తేవాలని ఆయన కోరారు. అనంతరం న్యాయవాది కోటి యాదవ్, సుమన్ టీవీ, మన గళం, హీరా ఇన్ సర్వీస్ అపార్ట్ మెంట్స్ సిబ్బంది, కిరణ్, నందకిషోర్, శివప్రసాద్, కిషోర్, నాగబాబు, వికాస్, రామాంజి, సాయి, గోపాల్, ఎల్.ఐ.సి.రామాంజనేయులు, పర్ల శివ, మునుస్వామి, షాన్, గోవిందరాజులు, వీరన్న, పాల్, మహేంద్ర, తదితరులు పాల్గొన్నారు.




# ఉల్లి రైతులను అడ్డం పెట్టుకొని వైసీపీ నేతలు డ్రామాలు

– ఎన్ని కుట్రలు పన్నినా వైసీపీని ప్రజలు నమ్మరు – మంత్రి టీజీ భరత్



మనగళం, కర్నూలు సిటీ : ఉల్లి రైతులను అడ్డం పెట్టుకొని వైసీపీ నేతలు డ్రామాలు ఆడుతున్నారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ విమర్శించారు. ఈమేరకు ఉల్లి ధరల విషయంలో వైసీపీ వైఖరిని ఖండిస్తూ సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తమ ప్రభుత్వం క్వింటాం ఉల్లిని రూ.1,200 కొనుగోలు చేస్తుందని, ఇదివరకే సాక్షాత్తూ సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించాలని చేశారు. అయినప్పటికీ వైసీపీ నేతలు ఉల్లి రైతులను రెచ్చగొడుతూ రాజకీయం చేస్తున్నారన్నారు. క్షేత్ర స్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే రైతులకు నష్టం లేకుండా చూసుకునేందుకు ప్రభుత్వం అన్నివిధాలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. గడిచిన ఎన్నికల్లో ప్రజలు ఛీ కొట్టినా వైసీపీ నాయకులకు ఇంకా బుద్ధిరాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవైపు సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తూ, మరోవైపు రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబునాయుడు అహర్నిశలు కష్టపడుతున్నారన్నారు. అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, కూటమి పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ప్రజాధరణ ఓర్వలేక వైసీపీ నాయకులు ప్రతి విషయాన్ని రాజకీయం చేస్తూ డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు 5 ఏళ్లు రైతులను పట్టించుకోలేదన్నారు. ఇప్పుడు ఏపని లేకుండా కేవలం రైతులను అడ్డం పెట్టుకొని ప్రభుత్వంపై బురదజల్లేందుకు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఉల్లి సమస్యను సీఎం చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారన్నారు. వైసీపీ అంటే డ్రామా.. డ్రామా అంటే వైసీపీ అని ఆయన ఎద్దేవా చేశారు. ఎలాంటి సమస్య లేకున్నా ఏదో ఉన్నట్టు సృష్టించడంలో వైసీపీ నేతలు ఆరితేరారని మంత్రి టి.జి భరత్ విమర్శించారు. పేపర్ ఉంది కదా అని ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని, తమ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను ప్రజలు గమనిస్తూ ఉన్నారన్నారు. అసత్యారోపణలకు పాల్పడితే ప్రజల నుంచి వైసీపీకి గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310